క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
15 ANNIVERSARY
హైదరాబాద్
3-5-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 31
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD







# ఆంధ్రప్రదేశ్ ప్రగతికి భుజం కాస్తాం

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని.. రాష్ట్ర ప్రగతికి భుజం కాస్తామని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌ను అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతికి ఉందని ఉద్ఘాటించారు. "ఇంద్రలోక రాజధాని పేరు అమరావతి.. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి. స్వర్ణాంధ్ర నిర్మాణానికి ఇది శుభసూచిక. స్వర్ణాంధ్ర విజన్‌కు అమరావతి శక్తినిస్తే.. వికసిత్ భారత్‌కు స్వర్ణాంధ్ర బలమవుతుంది" అని ప్రధాని పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయ సమీపంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులతోపాటు వివిధ కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులకు ఆయన వర్చువల్‌గా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

## దేశానికే మార్గదర్శకంగా అమరావతి రూపొందుతుంది

### కలలు కనడమే కాదు.. వాటిని నిజం చేసుకోవడంలో ఆంధ్ర ప్రజలు ముందుంటారు



### ఎన్టీఆర్ కలలుగన్న వికసిత్ ఆంధ్రప్రదేశ్‌ను నిజం చేస్తాం

### రాజధాని పునర్నిర్మాణ పనుల ప్రారంభ సభలో ప్రధాని మోదీ

అమరావతి పునర్నిర్మాణ సభలో మాట్లాడుతున్న ప్రధాని నరేంద్రమోదీ

**అమరావతి,(క్రైమ్ మిర్రర్)** అమరావతి రాజధాని పున:ప్రారంభోత్సవం జరిగిన రోజు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే రోజని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత ఐదు సంవత్సరాలు రాజధాని పనులు ఆగిపోయాయని, విధ్వంసం జరిగిందని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని పున:ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. ' ఈ రోజు చాలా గొప్ప రోజు. చరిత్రలో శాశ్వతంగా లిఖించదగ్గ రోజు. ఆ రోజు అమరావతి పనులకు ప్రధాని మోదీ గారు శంకుస్థాపన చేశారు. ఐదు సంవత్సరాలు విధ్వంసం జరిగింది. పనులు నిలిచిపోయాయి.

2లో

## మూడేళ్లలో అమరావతి నిర్మిస్తాం

- రాజధానికి సంబంధించి రూ.49 వేల కోట్ల విలువైన 74 పనులకు శంకుస్థాపన చేశాం.
- 5 కోట్ల మందీ 'నా రాజధాని' అని గర్వంగా చెప్పుకొనేలా కట్టిస్తాం
- కొత్త రాజధాని ప్రారంభోత్సవానికి మళ్లీ మోదీయే వస్తారు..
- గత ప్రభుత్వం అమరావతిని ఐదేళ్లూ విధ్వంసం చేసింది
- కేంద్ర సహకారం, ప్రధాని ఆశీస్సులతో
- 10 నెలల్లో పట్టాలెక్కించాం

# కాంగ్రెస్ అగ్రనేతలకు కోర్టు శ్రీముఖం

## సోనియా రాహుల్‌లకు ఢిల్లీ కోర్టు నోటీసులు

## నేషనల్ హెరాల్డ్ కేసులో నోటీసులు జారీ

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్)** నేషనల్ హెరాల్డ్ కేసులో మనీ లాండరింగ్ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ఈడీ దాఖలు చేసిన కేసులో వీరిద్దరికీ కోర్టు నోటీసులు పంపింది.

- మిగతా 2వ పేజీలో



# కులగణన అంశంలో దేశానికే రాష్ట్రం ఆదర్శంగా నిలిచింది

### సీడబ్ల్యూసీ సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్

- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ స్పష్టీకరణ
- జాతీయ కులగణనలో తెలంగాణ విధానాన్ని అనుసరించాలని సీడబ్ల్యూసీ తీర్మానం
- మమ్మల్ని చూసే కేంద్రం ముందుకు వచ్చిందన్న సీఎం రేవంత్
- ఢిల్లీలో జరిగిన భేటీకి ఖర్గే, రాహుల్, ప్రియాంక హాజరు



న్యూఢిల్లీ: దేశంలో త్వరలో చేపట్టనున్న జనగణనలో కులగణనను చేర్చాలన్న కేంద్ర నిర్ణయం వెనుక కాంగ్రెస్ పార్టీ అద్వితీయ పోరాటం ఉందని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) పేర్కొంది. ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ తన భారత్ జోడో పాదయాత్ర సందర్భంగా, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేసి చూపించిందని, దేశానికే మార్గదర్శిగా నిలిచిందని కొనియాడింది. తెలంగాణలో అన్ని వర్గాల నుంచి సమాచారం సేకరించి పారదర్శకంగా నిర్వహించిన కులగణన నమూనానే కేంద్రం అనుసరించాలని తీర్మానించింది.



## అవినీతి మరకలను నిరూపిస్తే దేనికైనా సిద్ధం


2లో

### అనర్హులని తేలితే నిర్మాణం మధ్యలో ఉన్నా ఇంటి కేటాయింపును రద్దు చేస్తాం

### పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరిక

- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక వేగవంతం చేయాలన్న మంత్రి
- నిరు పేదలకే ప్రాధాన్యం ఇవ్వాలన్న మంత్రి
- నిర్మించే ఇళ్ల విస్తీర్ణం 600 చదరపు అడుగులు మించకూడదన్న మంత్రి

2లో



2లో

## పెనుగాలుల బీభత్సం

- పలు ప్రాంతాల్లో మామిడి తోటలకు తీవ్ర నష్టం
- అన్నమయ్య జిల్లాలో 3,500 ఎకరాల్లో రాలిపోయిన కాయలు
- చిత్తూరు, జగ్గయ్యపేటలో పడిపోయిన విద్యుత్ స్తంభాలు
- పిడుగుపాటుతో ప్రకాశం జిల్లాలో 20 మేకలు, మన్యం జిల్లాలో రెండు ఆవులు మృతి
- నష్టం అంచనా వేసి ఆదుకోవాలంటున్న రైతులు

వీరఘట్టం: రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో శుక్రవారం తెల్లవారుజామున ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసాయి. ఈ వర్షాలకు మామిడి, అరటి, వరి, మొక్కజొన్న రైతులకు తీరని నష్టం వాటిల్లింది. అన్నమయ్య జిల్లాలో పెనుగాలులు, వర్షం బీభత్సం సృష్టించింది.

# వణుకుతున్న దాయాది

- భారత్‌ను నిలువరించండి ...అరబ్ దేశాలకు విజ్ఞప్తులు
- రాయబారులతో షరీఫ్ భేటీ ..ఉగ్రవేటలో మేం భారత్‌తోనే
- పాక్‌కు అమెరికా స్పష్టీకరణ ..మీ గడ్డపై ముష్కరులు: వాన్స్
- వారి వేటలో భారత్‌కు తోడ్పడండి ..దాయాదికి ఉపాధ్యక్షుని హితవు
- మాది 'ఉగ్ర'చరిత్రే: బిలావల్ ...ఎనిమిదో రోజూ పాక్ కాల్పులు

## కాంగ్రెస్ అగ్రనేతలకు
# కోర్టు శ్రీముఖం

(మొదటి పేజీ తరువాయి)

ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీటుకు సమాధానం ఇవ్వాలని వారిద్దరికి కోర్టు జారీ చేసిన నోటీసుల్లో స్పష్టం చేసింది. ఈ కేసు తదుపరి విచారణ మే 7వ తేదీకి వాయిదా వేసింది. అయితే ఈడీ ఇటీవల దాఖలు చేసిన ఛార్జిషీట్ విచారణ సమయంలో ప్రతివాదుల వాదనలు వింటామని ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే స్పష్టం చేశారు.కొత్త చట్ట నిబంధనల ప్రకారం నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో నిందితులను విచారించకుండా ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోలేమని.. ఈ నేపథ్యంలో విచారణకు హాజరయ్యేలా వారికి నోటీ–సులు ఇవ్వాలని ఈడీ ఇటీవల దిల్లీ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. గతవారం ఈ కేసును విచారించిన న్యాయస్థానం ఈడీ సమర్పించిన ఛార్జిషీట్‌లో సరైన పత్రాలు లేని కారణంగా రాహుల్, సోనియా గాంధీలకు నోటీసులు ఇచ్చేందుకు నిరాకరించింది. తాజాగా దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ చర్యలు తీసుకుంది. బిజెపి నేత సుబ్రమణ్య స్వామి జూన్ 2014లో దాఖలు చేసిన ప్రైవేట్ క్రిమినల్ ఫిర్యాదును మేజిస్ట్రేట్ కోర్టు స్వీకరించింది. ఆ తర్వాత ఈ కేసులో 2021లో ఈడీ దర్యాప్తు అధికారికంగా ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఛార్జిషీట్‌పై న్యాయబద్ధమైన విచారణ జరిగే సమయంలో ఎప్పుడైనా అవతలి పక్షంవారు తమ వాదనలు వినిపించే హక్కు ఉంటుందని ప్రత్యేక న్యాయమూర్తి జస్టిస్ విశాల్ గోగ్నే అన్నారు. దీనిపై తదుపరి విచారణను మే8కి వాయిదా వేస్తున్నట్లు– పేర్కొన్నారు. మనీలాండరింగ్ కేసులో నిందితులను విచారించకుండా ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోలేమని.. కాబట్టి విచారణకు హాజరయ్యేలా వారికి నోటీసులు ఇవ్వాలని ఈడీ ఇటీవల దిల్లీ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. గతవారం ఈ కేసును విచారించిన న్యాయస్థానం ఈడీ సమర్పించిన ఛార్జిషీట్‌లో సరైన పత్రాలు లేని కారణంగా రాహుల్, సోనియా గాంధీలకు నోటీసులు ఇచ్చేందుకు నిరాకరించింది. తాజాగా దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ చర్యలు తీసుకుంది. నేషనల్ హెరాల్డ్' మనీలాండరింగ్ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ (ఊ÷ఎస–।పు।ష ఉస।–షుసశషు).. అందులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ(÷ఎశ ఏశఠ), రాహుల్ గాంధీ సహా పలువురి పేర్లను పేర్కొంది. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను పెంచి పోషించారన్న ఫిర్యాదుల మేరకు ఈడీ, సీబీఐ దర్యాప్తు చేశాయి. సీబీఐ విచారణ మధ్యలోనే నిలిచినప్పటికీ.. ఈడీ దర్యాప్తు మాత్రం కొనసాగుతోంది. ఇటీవల ఈ కేసులో 2023, నవంబరులో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి చర్యలు ప్రారంభించింది. ఆస్తులున్న ప్రాంతాల్లో (దిల్లీ, ముంబయి, లఖ్‌నవూ) భవనాలకు నోటీసులు అంటించినట్లు వెల్లడించింది. కాంగ్రెస్ ఎంపీలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు– ఆ పార్టీ నేతలు శామ్ పిట్రోడా, సుమన్ దుబే పేర్లతో దిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లెయింట్ దాఖలు చేశారు. దీనిపై కోర్టు విచారణ చేపట్టింది.

# పెనుగాలుల బీభత్సం

రాయుచోటి నియోజకవర్గంలోని పలు మండలాల్లో మామిడికి అపారనష్టం వాటిల్లగా, రాజంపేట, రైల్వేకోడూరు నియోయిజకవర్గాల్లో అరటి పంటకు నష్టం వాటిల్లింది. రాయచోటి నియోజకవర్గ పర్యిధిలోని రామాపురం, లక్కిరెడ్డిపల్లె, సంబేపల్లె, పీలేరు నియోజకవర్గంలోని గుర్రంకొండ మండలంలో మామిడి కాయలు పెద్ద ఎత్తున నేలరాలాయి. రాజంపేట నియోజకవర్గంలోని వీరబల్లి, సిద్దవటం, రైల్వేకోడూరు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో అరటి, బొప్పాయి పంటకు కూడా నష్టం వాటిల్లింది. వీరబల్లి ప్రాంతంలో మామిడి చెట్లు విరిగి పడ్డాయి. మొత్తం మీద జిల్లా వ్యాప్తంగా 3,500 ఎకరాల్లో మామిడి తోటలకు నష్టం వాటిల్లింది. రైతులు కోట్లాది విలువైన పంటను నష్టపోయారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలో దాదాపు 2 గంటల పాటు బలంగా వీచిన గాలులకు షేర్‌మహ్మద్‌పేట, బలుసుపాడు, రాముచయిద్రునుపేట పంట పొలాల్లోని విద్యుత్ స్తంభాలు పడిపోయాయి. మామిడి తోటల్లో చెట్లు విరిగిపడ్డాయి. కొన్ని చోట్ల కల్లాల్లో ఆరబోసిన మొక్కజొన్న వర్షానికి పూర్తిగా తడిసిపోయింది. షేర్‌మహ్మద్‌పేటలో మూడు రేకుల ఇళ్లకు పైకప్పు లేచిపోయి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఏర్పడి గృహోపకరణాలు దగ్ధమయ్యాయి. 20కి పైగా విద్యుత్ స్తంభాలు పడిపోవటంతో శుక్రవారం సాయంత్రం వరుకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. జగ్గయ్యపేటలోని కోదాడ రోడ్డులో బాక్స్ క్రికెట్ కేంద్రం కుప్పకూలింది. చిత్తూరు, పలమనేరు మండలాల్లో శుక్రవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం దాకా భారీ వర్షం కురిసింది. మామిడి, తీగ పంటలు దెబ్బతిన్నాయి. చిత్తూరులోని పలు ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు విరిగి పడడంతో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. పలమనేరు ప్రాంతంలో బీర, కాకర, బీన్సు, అరటి తోటలు దెబ్బతిన్నాయి. పార్వతీపురం మన్యం జిల్లాలో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. అరటి, మామిడి, మొక్కజొన్న పంటలకు నష్టం వాటిల్లింది. రోడ్లపై చెట్లు కూలడంతో రాకపోకలకు ఆటంకం కలిగింది. వీరఘట్టం ఆర్‌అండ్‌బీ బంగ్లా సమీపంలో లెంక మురళీ అనే రైతుకు చెందిన రెండు పాడి ఆవులు పిడుగుపాటుకు గురై మృతి చెందాయి.

## అనర్హులని తేలితే నిర్మాణం మధ్యలో ఉన్నా ఇంటి కేటాయింపును రద్దు చేస్తాం

ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అర్హులైన నిరుపేదలను గుర్తించడంలో జాప్యం చేయవద్దని, ఒకవేళ అనర్హులని తేలితే నిర్మాణం మధ్యలో ఉన్నప్పటికీ కేటాయింపును రద్దు చేస్తామని స్పష్టం చేశారు.నేడు సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి మంత్రి పొంగులేటి.. ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి, నీట్ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇందిరమ్మ గృహాల కేటాయింపు అత్యంత పారదర్శకంగా జరగాలని, జాబితా 1, 2, 3లతో సంబంధం లేకుండా అర్హులైన నిరుపేదలను గుర్తించి వారికి గృహాలను కేటాయించాలని దిశానిర్దేశం చేశారు.

# కులగణన అంశంలో దేశానికే రాష్ట్రం ఆదర్శంగా నిలిచింది

(మొదటి పేజీ తరువాయి)

దేశంలోని అణగారిన వర్గాలకు విద్య, ఉపాధి, రాజకీయ అంశాల్లో న్యాయం చేసేలా జనగణనను ఎప్పట్లోగా పూర్తి చేస్తుందో కేంద్రం చెప్పాలని డిమాండ్ చేసింది. శుక్రవారం సాయంత్రం న్యూఢిల్లీ అక్బర్ రోడ్డులోని పార్టీ ప్రధాన కార్యాలయంలో సీడబ్ల్యూసీ భేటీ జరిగింది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో పాటు తెలుగు రాష్ట్రాల నుంచి కమిటీ సభ్యులు దామోదర రాజనరసింహ, రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు హాజరయ్యారు. ప్రధానంగా కులగణన, పహల్గాం ఉగ్రదాడిపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడారు.

రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర మొదలు, మొన్నటి లోక్‌సభ ఎన్నికల వరకు ఇదే అంశాన్ని ముందుపెట్టి కాంగ్రెస్ పార్టీ పోరాడిందని ఖర్గే చెప్పారు. పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో కులగణన పూర్తి చేసి ప్రభుత్వ పథకాల్లో అమలు చేసే ప్రక్రియను సైతం మొదలు పెట్టిందని ప్రశంసించారు. ప్రజల సమస్యలను నిజాయితీగా లేవనెత్తితే, ఎన్డీఏ వంటి మొండి ప్రభుత్వాలు తలవంచాల్సిందేనని రాహుల్‌గాంధీ నిరూపించారని అన్నారు. అయితే కులగణన సమస్యను ఒక మంచి ముగింపు వచ్చేంత వరకు కాంగ్రెస్ నేతలంతా అప్రమత్తతతో వ్యవహరించాలని సూచించారు. అనంతరం ఇదే అంశంపై చేసిన తీర్మానంలోనూ తెలంగాణ అంశాన్ని సీడబ్ల్యూసీ ప్రస్తావించింది. 'తెలంగాణలో కులగణనకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం పాటించిన విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అనుసరించాల్సిన అవసరం ఉందని సీడబ్ల్యూసీ భావిస్తోంది. తెలంగాణలో కుల సర్వే రూపకల్పన పూర్తిగా పౌర సమాజం, సామాజికవేత్తలు, నాయకుల క్రియాశీల ప్రమేయంతో.. సంప్రదింపులు, పారదర్శక ప్రక్రియ ద్వారా జరిగింది. ఈ సర్వే పూర్తిగా బ్యూరోక్రాటిక్ విధానంలో కాకుండా ప్రజల పరిశీలన నుంచి వచ్చింది. అందువల్ల జాతీయ స్థాయి కులగణన కోసం తెలంగాణ పాటించిన విధానాన్ని అనుసరించాలని సీడబ్ల్యూసీ కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా కోరుతోంది. కేంద్రం విశ్వసనీయమైన, శాస్త్రీయమైన, భాగస్వామ్య నమూనాను రూపొందించేందుకు వీలుగా మా పూర్తి మద్దతును ప్రకటిస్తున్నాం. సంప్రదింపులు, జవాబుదారీతనం సమ్మిళితత్వంతో విలువలను ప్రతిబింబించే చట్రాన్ని రూపొందించడంలో సహకరించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..'అని సీడబ్ల్యూసీ తన తీర్మానంలో పేర్కొంది. 'కులగణన ప్రక్రియలో జాప్యం చేయకూడదు. అన్ని రాజకీయ పార్టీలను పూర్తి విశ్వాసంలోకి తీసుకోవాలి. ఈ అంశంపై పార్లమెంట్‌లో వెంటనే చర్చ జరపాలి. ప్రభుత్వం వెంటనే అవసరమైన నిధులను కేటాయించి, జనాభా లెక్కల ప్రతి దశకు నిర్దిష్టమైన సమయాన్ని ప్రకటించాలి. కులగణన వివరాల నమోదు ప్రక్రియ పూర్తి సమగ్రంగా, పారదర్శకంగా ఉండేలా చూడాలి. రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలకు, విద్యా, ఉపాధి అవకాశాలకు ఈ కులగణనే ప్రాతిపదికగా ఉండాలి. కుల గణన సరిగ్గా జరిగి అమలైతే సమాజంలోని అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరుతుంది..'అని తీర్మానంలో స్పష్టం చేసింది.

**పూర్తి పారదర్శకతతో నిర్వహించాం: సీఎం రేవంత్**

తెలంగాణలో కులగణన జరిగిన తీరును సీడబ్ల్యూసీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివరించారు. కచ్చితత్వంతో, పూర్తి పారదర్శకంగా కులగణన నిర్వహించామని తెలిపారు. 'బీసీల జనాభా గతం కన్నా 6 శాతం మేర పెరిగింది. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం చేసి, దానిని పార్లమెంట్ ఆమోదానికి పంపించాం. విద్య, ఉద్యోగం, ఉపాధి, నిధుల కేటాయింపుల్లో ఓబీసీ, ఆదివాసీ, దళితులు, మైనార్టీలకు ప్రయోజనం చేకూరేలా ఇకపై ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయి. కులగణనతో ఆయా వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని మేము విశ్వసిస్తున్నాం. మమ్మల్ని చూసే కేంద్రం కూడా కులగణన చేసేందుకు ముందుకొచ్చింది. దీనిపై రాష్ట్రంలోని నిమ్న వర్గాల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి..'అని సీఎం తెలిపారు. రేవంత్, దామోదరకు అభినందనలు కులగణన ప్రక్రియలో చేసిన శ్రమ, అమలులో చూపిన చొరవపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి దామోదరలను సీడబ్ల్యూసీ కీలక

# ఆంధ్రప్రదేశ్ ప్రగతికి భుజం కాస్తాం

(మొదటి పేజీ తరువాయి)

మళ్లీ ప్రధాని మోదీ గారే పున:ప్రారంభం చేస్తున్నారంటే.. దీనికంటే మంచి రోజు చరిత్రలో ఇంకోటి లేదని అన్నారు. ఉగ్రవాదం గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ.. ' ముందుగా మీ అందరికీ ఓ విషయం చెప్పాలి. గతంలో మోదీ గారిని ఎప్పుడు కలిసినా.. చాలా ఆహ్లాదకరంగా ఉండేవారు. కానీ, మొన్న అమరావతి కార్యక్రమానికి పిలవడానికి వెళ్లాను. ఆ మీటింగ్ చాలా గంభీరంగా సాగింది. దీనికి కారణం.. ' నా దేశ ప్రజలు ఉగ్రవాదుల దాడిలో చనిపోయారు' అన్న ఆవేదన మోదీ గారిలో చూశాను. ఈ సందర్భంగా మీ అందరి తరపునా ఆయనకు నేనో విజ్ఞప్తి చేస్తున్నాను. ఉగ్రవాదాన్ని అణిచివేయడానికి మోదీ, కేంద్రం తీసుకునే నిర్ణయాలకు మేము అండగా ఉంటాం' స్పష్టం చేశారు. నరేంద్ర మోదీ నాయకత్వం గురించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ' రైట్ –టైం .. రైట్ లీడర్ ఫర్ ది నేషన్.. దట్ ఈజ్.. నరేంద్ర మోదీజీ. చాలా దృఢమైన నాయకుడు.. బ్యాలెన్స్ కలిగిన నాయకుడు. ప్రపంచం నలుమూలలా ఉన్న ప్రజలందరూ మోదీ నాయకత్వాన్ని మెచ్చుకుంటున్నారు. నరేంద్ర మోదీ తన 11 ఏళ్ల పాలనలో ప్రపంచ ఎకానమీలో దేశాన్ని 10 స్థానం నుంచి 5వ స్థానానికి తీసుకువచ్చారు. ఈ సంవత్సరం జపాన్‌ను వెనక్కు నెట్టి 4వ స్థానంలోకి రాబోతోందని అన్నారు. ఈ సందర్భంగా వందేమాతరం అంటూ ప్రజలను ఉత్తేజితులను చేయగా మోడీ కూడా వంత కలిపారు. వందేమాతరం.. భారత్ మాతాకీ జై అంటూ చంద్రబాబు నినాదాలు చేశారు. ప్రజలతోనూ సీఎం నినాదాలు చేయించారు. ఏపీ కలల రాజధాని అమరావతి కేవలం ఒక నగరం మాత్రమే కాదు.. ఐదు కోట్ల మంది ప్రజల సెంటిమెంట్ అని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం, ఆశలు, ఆకాంక్షలకు ఈ నగరమే ప్రతిరూపమన్నారు. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా 29 వేల మంది రైతులు ఏకంగా 34వేల ఎకరాల భూమిని రాజధానికి పూలింగ్ కింద ఇచ్చారంటే.. దేశానికే కాదు.. ప్రపంచానికే ఇదో చరిత్ర అన్నారు. అలాంటి అమరావతి నగర నిర్మాణం తలపెడితే.. గత ఐదేళ్లలో ఎలాంటి విధ్వంసం జరిగిందో చూశామన్నారు.సరైన సమయంలో.. సరైన నేత దేశాన్ని పాలిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా మోదీ నాయకత్వాన్ని ఆమోదిస్తున్నారు. మోదీ అధికారంలోకి వచ్చినప్పుడు భారత ఆర్థిక వ్యవస్థ పదో స్థానంలో ఉండేది. ప్రస్తుతం ఐదో స్థానానికి ఎదిగింది. త్వరలోనే మూడో స్థానానికి చేరుతుంది. 2047 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతుంది. ఒకవైపు అభివృద్ధి మరోవైపు పేదరిక నిర్మూలనకు మోదీ కృషి చేస్తున్నారు. కులగణన చేయాలని ఇటీవల మోదీ నిర్ణయం తీసుకున్నారు. ఇదో గొప్ప నిర్ణయం అని ప్రశంసించారు. గత ఎన్నికల్లో ప్రజలంతా ఓట్లేసి గెలిపించారు. మోదీపై నమ్మకం, తెదేపా, జనసేన కలిసి పనిచేస్తే రాష్ట్రం మొత్తం తిరగబడింది. 93శాతం హిట్‌రేట్ వచ్చింది. మేం అధికారంలోకి వచ్చేసరికి ఆర్థిక వ్యవస్థ అగమ్య గోచరం. ఏం చేయాలో తెలియని పరిస్థితి. నేను నాలుగోసారి సీఎం.. కానీ, ఎటు– చూసినా అగాథమే. అలాంటి సమయంలో వెంటిలేటర్‌పై ఉన్న ఆర్థిక వ్యవస్థకు కేంద్రం, వ్యక్తిగతంగా ప్రధాని మోదీ ఆక్సిజన్ ఇచ్చారు. ఇప్పుడిప్పుడే రికవరీ అవుతున్నాం. వెంటిలేటర్ నుంచి బయటకు వచ్చాం.. ఇంకా కొన్నిరోజుల పాటు– సహకారం వస్తే ఒక బలమైన ఆర్థిక వ్యవస్థగా ఏపీని రూపకల్పన చేస్తామని హామీ ఇస్తున్నా అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఎపిని అగ్రగామిగా నిలుపుతామని అన్నారు. అమరావతి కోసం రైతులు వీరోచితంగా పోరాడారు. మీ పోరాటం వల్లే అమరావతి పునః ప్రారంభమైంది. ఇది మీ అందరి విజయం. బాధలు, అవమానాలు, లాఠీ దెబ్బలు తిన్నారు, జైళ్లకు వెళ్లారు. అయినా వెనకడుగు వేయలేదు.. హ్యాట్సాఫ్. ఇలాంటి ఉద్యమాన్ని నా చరిత్రలో ఎన్నడూ చూడలేదు. మళ్లీ చూస్తానని కూడా నమ్మకంలేదు. అలాంటి ఉద్యమం చేసిన ఉద్యమకారు లందరికీ సెల్యూట్ చేస్తున్నా. 2024 ఎన్నికల్లో ఏకపక్షంగా ఇచ్చిన ప్రజాతీర్పుతో అమరావతి మళ్లీ ఊపిరి పోసుకుంది.

# మూడేళ్లలో అమరావతి నిర్మిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

అమరావతి: రాజధాని అమరావతి నిర్మాణాన్ని మూడేళ్లలో పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. 5 కోట్ల మంది ప్రజలూ 'నా రాజధాని అమరావతి' అని గర్వంగా చెప్పుకొనేలా నిర్మిస్తామని వెల్లడించారు. కొత్త రాజధానిని ప్రారంభించేందుకు మూడేళ్ల తర్వాత మళ్లీ మీరే రావాలంటూ ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. 'గత ప్రభుత్వం ఐదేళ్లపాటు అమరావతిని పూర్తిగా విధ్వంసం చేసింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఏకపక్షంగా వచ్చిన ప్రజాతీర్పుతో అమరావతి మళ్లీ ఊపిరిపోసుకుంది. గత 10 నెలల్లో సవాళ్లు అధిగమించాం. కేంద్ర ప్రభుత్వ సహకారం, ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులతో.. అమరావతి నిర్మాణాన్ని పట్టాలెక్కించాం. ఈ ఒక్కరోజే రూ.49 వేల కోట్ల విలువైన 74 పనులకు శంకుస్థాపన చేశాం' అని పేర్కొన్నారు. అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవ సభలో శుక్రవారం ఆయన ప్రసంగించారు. 'గతంలో ప్రధాని నరేంద్ర మోదీయే అమరావతి పనులకు శంకుస్థాపన చేశారు. ఇప్పుడు ఆయన చేతుల మీదుగానే పనులు పునఃప్రారంభమవుతున్నాయి. ఐదేళ్లపాటు సాగిన విధ్వంసాన్ని దాటుకుని మళ్లీ రాజధాని పనులు పునఃప్రారంభించుకుంటున్నామంటే ఇంతకంటే మంచి రోజు ఉండదు. రాష్ట్ర చరిత్రలో శాశ్వతంగా లిఖించదగ్గ రోజు ఇది' అని వ్యాఖ్యానించారు. చంద్రబాబు ప్రసంగంలోని ప్రధానాంశాలివి.ప్రధాని నరేంద్ర మోదీని గతంలో ఎప్పుడు కలిసినా చాలా ఆహ్లాదంగా కనిపించేవారు. అమరావతి పనుల పునఃప్రారంభానికి ఆహ్వానించేందుకు వెళ్లినప్పుడు చాలా గంభీరంగా ఉన్నారు. ఉగ్రదాడిలో దేశ ప్రజలు ప్రాణాలు కోల్పోయారనే ఆవేదన ఆయనలో చూశా. ఉగ్రవాదాన్ని అణచివేయటానికి కేంద్రం, ప్రధాని తీసుకునే ప్రతి చర్యకు, నిర్ణయానికి మేం అండగా ఉంటాం. సరైన సమయంలో సరైన నేత (మోదీ) దేశాన్ని పరిపాలిస్తున్నారు. ఆయన బలమైన నాయకుడు. ప్రపంచం మొత్తం ఆయన నాయకత్వాన్ని అంగీకరిస్తోంది.2014లో మోదీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టే నాటికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ 10వ స్థానంలో ఉండేది. గత పదకొండేళ్ల పాలనలో 5వ స్థానానికి చేర్చారు. ఐఎంఎఫ్ అంచనాల ప్రకారం ఈ ఏడాది మన దేశం జపాన్ ఆర్థిక వ్యవస్థను దాటేసి 4వ స్థానానికి చేరుకుంటుంది. 2027 నాటికి 3వ స్థానానికి వెళ్తుంది. 2047 నాటికి 1 లేదా 2వ స్థానాల్లో ఉంటుంది. ఇది ప్రధాని మోదీతోనే సాధ్యం. సంక్షేమం, అభివృద్ధి, సాధికారత అనే మోదీ మోడల్‌తో కొత్త భారతదేశం ఆవిష్కృతమవుతోంది. 11 ఏళ్లలో 15 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చారు. అభివృద్ధి, పేదరిక నిర్మూలన మోదీ సిద్ధాంతాలు. ఆయనకు వ్యక్తిగత ఆసక్తులు లేవు. జాతీయ ప్రయోజనాలే ముఖ్యం. కులగణన చేపట్టాలని కేంద్ర మంత్రివర్గం తాజాగా తీసుకున్న నిర్ణయం విప్లవాత్మకం. ఇది గేమ్ ఛేంజర్ అవుతుంది. మోదీ చేతుల్లో దేశం సురక్షితంగా ఉంటుంది. అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంది.

**కేంద్ర సహకారంతో వెంటిలేటర్ నుంచి బయటకొచ్చాం**

మేం అధికారం చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అగమ్యగోచరంగా ఉంది. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కేంద్ర ప్రభుత్వం, వ్యక్తిగతంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆక్సిజన్ అందించటంతో వెంటిలేటర్‌పై నుంచి బయటకొచ్చాం. మరికొన్ని రోజులు సహకారం అందిస్తే బలమైన ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం. సాంకేతికత అంటే నరేంద్ర మోదీ. ఏ ఇతర రాజకీయ నాయకుడూ ఆయనలా సాంకేతికతను అర్థం చేసుకోలేరు. సెమీ కండక్టర్లు, జామ్ మోడల్, యూపీఐ వంటివి ఆయనే ఈ దేశానికి తీసుకొచ్చారు. 2023లో ఆయనే క్వాంటమ్ మిషన్ ప్రారంభించారు.

# అవినీతి మరకలను నిరూపిస్తే దేనికైనా సిద్ధం

### నా పరిధిలో ఉన్న అన్నింటిలో విచారణ చేసుకోండి

### మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్

### అధికారుల బదిలీ సర్వ సాధారణం

హైదరాబాద్: తన పరిధిలో ఉన్న శాఖల్లో అవినీతి జరిగిందంటూ వచ్చిన ఆరోపణలను మంత్రి పొన్నం ప్రభాకర్ ఖండించారు. దీనికి సంబంధించి తన పరిధిలోని అన్ని డిపార్ట్ మెంట్లలో విచారణ చేసుకోవచ్చని సవాల్ చేశారు. మీడియాతో చిట్ చాట్ చేసిన పొన్నం తనపై వచ్చిన అవినీతి ఆరోపణలపై స్పందించారు. చిన్నస్థాయి నుంచి మంత్రిగా ఎదిగానని, తనపై వచ్చిన అవినీతి మరకలను నిరూపిస్తే తాను దేనికైనా సిద్ధమేనన్నారు.తప్పుడు ప్రచారాన్ని సహించేది లేదని, తన దగ్గరున్న ప్రిన్సిపల్ సెక్రటరీ నుంచి కింది స్థాయి అధికారి వరకూ మంచి సంబంధాలున్నాయన్నారు. ఇలంబర్తికి తనకు ఎలాంటి విభేదాలు లేవన్నారు. అధికారుల బదిలీలు ప్రభుత్వంలో సర్వసాధారణంగా జరుగుతుందన్నారు. ఇలంబర్తికి వచ్చింది ప్రమోషన్.. డిమోషన్ కాదన్నారు. ఇదిలా ఉంటే, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తి బదిలీ అయిన సంగతి తెలిసిందే. కొత్త కమిషనర్ గా ఆర్వీ కర్ణన్ ను నియమించింది ప్రభుత్వం. 2024 జూన్ లో రోనాల్డ్ రోస్ ని పక్కన పెట్టి జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా అమ్రాపాలి నియమించింది ప్రభుత్వం. ఐదు నెలల పాటు పనిచేయగానే అమ్రాపాలి ఏపీకి వెళ్లాల్సి వచ్చింది. దీంతో 2024 అక్టోబర్ లో బల్దియా బాస్ గా ఇలంబర్తిని నియమించారు. ఆరు నెలలు పని చేయగానే ఐఏఎస్ బదిలీల్లో భాగంగా ఇలంబర్తిని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్( %హీూఖణ%) సెక్రెటరీగా బదిలీ చేసింది ప్రభుత్వం. ఈ క్రమంలోనే మంత్రి పొన్నం ప్రభాకర్ పై అవినీతి ఆరోపణలు రావడం, దానికి ఇలంబర్తి అంశాన్ని లింకు పెట్టడంతో వివాదం పెద్దదిగా మారింది. దీనిపై పొన్నం ప్రభాకర్ వివరణ ఇవ్వడమే కాకుండా అవినీతిని నిరూపించాలంటూ సవాల్ చేశారు.




## హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు

### 8న ప్రారంభించనున్న సిఎం రేవంత్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ నగరంలో భారీ స్పందన పొందిన హైడ్రా ఇప్పుడు ఇతర జిల్లాలకు కూడా విస్తరించేందుకు సన్నద్ధమవుతోంది. అక్రమ నిర్మాణాల కూల్చివేత, చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్న ఈ ప్రత్యేక విభాగానికి ఇటీవల ప్రభుత్వం మరిన్ని అధికారాలు అప్పగించింది. ఈ నేపథ్యంలో, హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించినట్లుగా, త్వరలో ప్రత్యేక హైడ్రా పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు అనుగుణంగా 8వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పోలీస్ స్టేషన్‌ను అధికారికంగా ప్రారంభించనున్నారు. ఇకపై చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూములపై జరిగే అక్రమ ఆక్రమణలపై స్థానికులు లేదా అధికారులు ఫిర్యాదు చేస్తే, హైడ్రా పోలీస్ స్టేషన్లలోనే కేసులు నమోదు అవుతాయి. ఇప్పటివరకు సాధారణ పోలీస్ స్టేషన్లలో నమోదైన భూకబ్జా కేసులపై హైడ్రా దాడులు జరుపుతూ వస్తోంది. అయితే త్వరలోనే ఈ కేసులు సాధారణ స్టేషన్ల నుంచి హైడ్రా స్టేషన్లకు బదిలీ అయ్యే అవకాశం ఉంది.

# బిసిల గురించి కిషన్ రెడ్డికేం తెలుసు

## మాపై విమర్శలు చేస్తే సహించం.. విమర్శలు గుప్పించిన ఎమ్మెల్యే దానం

### తెలంగాణ మున్మాటికీ రోల్ మోడల్ అన్న బీర్ల అయిలయ్య



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి బీసీల గురించి ఏమి తెలుసని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రశ్నించారు. శుక్రవారం హైదరాబాద్‌లో మీడియాతో దానం నాగేందర్ మాట్లాడారు. బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు కిషన్‌రెడ్డికి లేదని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కులగణన ఎక్కడ చేయలేదని చెప్పారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణని రోల్ మోడల్‌గా తీసుకొమ్మన్నారని చెప్పారు. బీసీలం అల్ప సంతోషులమని అన్నారు. విమర్శలు ప్రతి విమర్శలు వల్ల సాధించేది ఏమీ లేదని ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు. ఇకపోతే దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో కులగణన చేసి రోల్ మోడల్‌గా నిలిచామని తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సీఎల్పీ మీడియా పాయింట్‌లో బీర్ల ఐలయ్య మాట్లాడారు. సాహోసోపేత నిర్ణయాలతో దేశానికే రోల్ మోడల్‌గా తెలంగాణని ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. జనగణనలో కులగణన చేస్తామన్న మోదీ కేబినెట్‌కి ధన్యవాదాలు తెలిపారు. దేశం అంత బీసీలకి న్యాయం జరగాలని అన్నారు. ఇక్కడ ఉన్న బీజేపీ నేతలు విమర్శలు చేస్తున్నారని అన్నారు. గతంలో రాహుల్ గాంధీ పాదయాత్రలో ప్రజల సమస్యలు చూసి కులగణన జరగాలని పోరాడారని చెప్పారు. తెలంగాణలో కులగణన రాహుల్ గాంధీ విజన్ అని చెప్పారు. కేంద్రమంత్రి అయ్యి ఉండి కిషన్‌రెడ్డి ఆలోచించి మాట్లాడాలని అన్నారు. ఏ లెక్కల ప్రకారం తమ కులగణన తప్పని కిషన్ రెడ్డి అంటున్నారని నిలదీశారు. రేపు కేంద్రం కులగణన చేసిన తర్వాత ఆ లెక్కలు చూసి చెప్పాలని సవాల్ విసిరారు. తెలంగాణని కేంద్రం రోల్ మోడల్‌గా తీసుకున్నందుకు రాష్ట్ర బీజేపీ నేతలకి దిమ్మ తిరిగిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి భారత్‌లో హీరోగా నిలబడటం కేంద్ర మంత్రులు జీర్ణించుకోలేక పోతున్నారని బీర్ల ఐలయ్య అన్నారు. కార్మిక దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత నిన్న నిజాలు మాట్లాడారని తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని గత పదేళ్లలో అభివృద్ధి చేయలేదని అన్న కవిత మాటలను స్వాగతిస్తున్నామని చెప్పారు. ఇప్పుడు కవితకి తలసరి ఆదాయం గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో కొండలు, గుట్టలు, వెంచర్లకు రైతు రైతుబంధు ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ కులగణనలో పాల్గొనలేదని.. అప్పుడు కవితకి సామాజిక న్యాయం ఎందుకు గుర్తుకు రాలేదని నిలదీశారు. కేసీఆర్ హయాంలో ఆర్టీసీ కార్మికులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేసినప్పుడు కవిత ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నపుడు కవితకి ఏం గుర్తుకురాదని విమర్శించారు. అధికారం పోయాక సామాజిక న్యాయమని కవిత అంటున్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ పేదల నాయకుడని అభివర్ణించారు. ఇచ్చిన హామీలని ఒక్కొక్కటి అమలు చేస్తూ బీఆర్ఎస్ కంటే రేవంత్ ప్రభుత్వంలో మంచి పాలన అందిస్తున్నామని చెప్పారు. వరి ఏస్తే ఉరే అని చెప్పి కేసీఆర్ ఫాంహౌస్‌లో వరి పండిచినప్పుడు కవితకి రైతులు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో ఎక్కడ ఎన్నికలు ఉంటే అక్కడ సంక్షేమ పథకాలు వచ్చేవని అన్నారు. గత పదేళ్లు ప్రశ్నించని కవిత తన పార్టీలో ప్రాధాన్యత తగ్గగానే ప్రశ్నించటం ప్రారంభించిందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పేర్కొన్నారు.

## దోస్త్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

### నేటినుంచి 21వరకు దరఖాస్తులు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలోని డిగ్రీ కళాశాలల్లో చేరాలనుకునే విద్యార్థులకు దోస్త్ నోటిఫికేషన్ విడుదలయ్యింది. ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాల కృష్ణ రెడ్డి , కళాశాల విద్యా శాఖ కమిషనర్ శ్రీ దేవసేన సంయుక్తంగా డిగ్రీ ఆన్‌లైన్ అడ్మిషన్స్ దోస్త్ 2025-26 నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. దీంతో రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించేందుకు మార్గం సుగమం కానుంది. ఈ సందర్భంగా చైర్మన్ బాల కృష్ణ రెడ్డి మాట్లాడుతూ, ఈసారి మూడు విడతల్లో అడ్మిషన్లు జరుగుతాయని తెలిపారు. మొదటి దశ అడ్మిషన్ల కోసం ఈ నెల 3వ తేదీ నుండి 21వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని వెల్లడించారు. ఆ తర్వాత, ఈ నెల 10వ తేదీ నుండి 22వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు అందుబాటులో ఉంటాయి. విద్యార్థులు తమకు నచ్చిన కళాశాలలు, కోర్సులను ఈ సమయంలో ఎంచుకోవచ్చు. మొదటి దశ సీట్ల కేటాయింపు మే 29న జరుగుతుంది. ఇక, మొదటి సెమిస్టర్ తరగతులు జూన్ 30వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో మొత్తం 1057 డిగ్రీ కళాశాలలు ఉండగా, వీటిలో 987 కళాశాలలు దోస్త్ పరిధిలోకి వస్తాయి. మిగిలిన 70 కళాశాలలు ఈ ప్రక్రియలో పాల్గొనవు. ఈసారి ప్రవేశాల ప్రక్రియలో బకెట్ సిస్టమ్ ఉంటు-ందని చైర్మన్ తెలిపారు. అంతేకాకుండా, ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయబడతాయి. రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలల్లో మొత్తం 4,67,456 సీట్లు అందుబాటులో ఉన్నాయని అధికారులు వెల్లడించారు.

## తెలంగాణలోని మదర్సాలపై రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు

### తెలంగాణలో అనుమతిలేని మదర్సాలు పెరుగుతున్నాయని ఎంపీ రఘునందన్ ఆరోపణ

### జిన్నారం మదర్సాలో బీహార్ విద్యార్థులు, బంగ్లాదేశీయుల ప్రమేయంపై అనుమానం వ్యక్తం

### మదర్సాల వివరాలు, నియంత్రణపై సీఎంకు లేఖ రాయనున్నట్లు వెల్లడి

### విషయాన్ని గవర్నర్, కేంద్ర హోంమంత్రి దృష్టికి తీసుకెళతానని ప్రకటన

తెలంగాణ రాష్ట్రంలో అనుమతులు లేకుండా అనేక మదర్సాలు కార్యకలాపాలు సాగిస్తున్నాయని, వాటిపై ప్రభుత్వ నియంత్రణ కొరవడిందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, రాష్ట్రంలో కొత్తగా వెలుస్తున్న మదర్సాలలో ఎన్నింటికి అధికారిక అనుమతులు ఉన్నాయో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాయనున్నట్లు తెలిపారు. జిన్నారం మదర్సాపై తీవ్ర అనుమానాలు ముఖ్యంగా తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని సంగారెడ్డి జిల్లా జిన్నారం మదర్సా కార్యకలాపాలపై తమకు అనుమానాలు ఉన్నాయని రఘునందన్ రావు అన్నారు. జిన్నారం మదర్సాలో మొత్తం 70 మంది విద్యార్థులు ఉండగా, వారిలో 65 మంది బీహార్‌లోని కిషన్ గంజ్ జిల్లాకు చెందిన వారని, వారికి బోధించే ఉపాధ్యాయులు కూడా అదే ప్రాంతం వారని ఆయన పేర్కొన్నారు. కిషన్ గంజ్ బంగ్లాదేశ్ సరిహద్దుకు సమీపంలో ఉందని, అక్కడి నుంచి బంగ్లాదేశీయులు వలస వచ్చి జిన్నారంలో శిక్షణ పొందుతున్నారేమోనన్న అనుమానం కలుగుతోందని అన్నారు. కిషన్ గంజ్‌లో బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వలస వచ్చిన వారు స్థానిక హిందువుల భూములను బలవంతంగా లాక్కుంటూ 'ల్యాండ్ జిహాద్'కు పాల్పడుతున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయని ఆయన గుర్తు చేశారు. జిన్నారంలో కోదండరామస్వామి ఆలయ భూముల్లో మదర్సా ఎలా ఏర్పాటైందో అధికారులు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై తాను సాధారణ పౌరుడిగా చేసిన ప్రాథమిక విచారణలోనే అనేక ఆశ్చర్యకరమైన విషయాలు తెలిశాయని, పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తే మరిన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయని అభిప్రాయపడ్డారు.

## హైదరాబాద్ ఆర్టీసీ ప్రయాణికులకు తీపి కబురు.. అలా ఇక డీలక్స్‌లో తిరగొచ్చు

### నగర ప్రయాణికుల సౌకర్యార్థం నిర్ణయం తీసుకున్నామన్న టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ నగరంలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే సాధారణ పాస్ హోల్డర్లకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) శుభవార్తను అందించింది. ఇకపై వారు అదనంగా రూ. 20 చెల్లించి మెట్రో డీలక్స్ బస్సుల్లోనూ ప్రయాణించేందుకు అవకాశం కల్పిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. నగర ప్రయాణికుల ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ఈ కొత్త పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. దీనిని 'మెట్రో కాంబో టికెట్' పేరుతో పరిచయం చేశారు. జనరల్ బస్‌పాస్‌తో పాటు మెట్రో బస్‌పాస్ కలిగిన ప్రయాణికులు కూడా ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చు.



## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కాంగ్రెస్ నేతల భేటీ

### బిసి బిల్లు ఆమోదించినందుకు పొన్నం తదితరలు కృతజ్ఞతలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ బీసీ నేతలు శుక్రవారం ఉదయం రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసి కృతజ్ఞతలు తెలియచేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, కేకే, మధుయాష్కీ నేతృత్వంలో గవర్నర్‌ను కలిశారు. బీసీలకు రాజకీయ, విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఉభయ సభల్లో చేసిన బిల్లుకు గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపినందుకు కాంగ్రెస్ నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా గవర్నర్‌ను కలిసిన వారిలో ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరలు ఉన్నారు. స్థానిక సంస్థలు, విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మార్చి 18 శాసనసభలో ప్రవేశపెట్టిన రెండు బిల్లులు ఆమోదం పొందాయి. ఆ మరుసటి రోజు మంగళవారం వాటిని శాసన మండలిలో ప్రవేశపెట్టి ఆమోదంపొందిన అనంతరం వాటిని ప్రభుత్వం గవర్నర్‌కు పంపారు. ఆయన వాటిని పరిశీలించి.. రాష్ట్రపతికి పంపారు. తొలుత.. 'తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ (విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు) బిల్లు-2025', 'తెలంగాణ బీసీ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లబిల్లు-2025'ను మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో ప్రవేశపెట్టారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీసీలకు ఉన్న రిజర్వేషన్లు 29 శాతం. వాటిని 42 శాతానికి పెంచుతూ ఆమోదించిన బిల్లు చట్ట రూపం దాల్చాలంటే.. పార్లమెంటు-లో 2/3 మెజారిటీతో వాటికి ఆమోదం పొందాల్సి ఉంది. ఇందుకు కారణం.. సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన పలు తీర్పులే. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలందరికీ అమలు చేసే రిజర్వేషన్లన్నీ కలిపి 50 శాతాన్ని మించకూడదని గతంలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. ఒకవేళ.. రిజర్వేషన్లను పెంచితే వాటిని రాజ్యాంగంలోని షెడ్యూల్ 9లో చేర్చాల్సి ఉంటు-ంది. అందుకే.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 31 (సి) ప్రకారం రాష్ట్రపతి ఆమోదం కోసం పంపుతున్నట్టు- బిల్లుల్లో పేర్కొంది. న్యాయ సలహా తీసుకుని రాష్ట్రపతి వాటిపై ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటు-ంది. అవి చట్టపరంగా నిలబడాలంటే మాత్రం.. బిల్లులను పార్లమెంటు- ఉభయ సభలు ఆమోదించాలి.

## కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది: మాజీ మంత్రి హరీశ్‌రావు

జహీరాబాద్: భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణను పూర్తిగా విస్మరించిందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు (%ఝతీఅంష్ట్ర =ఖశీ%) విమర్శించారు. జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు భాజపా నేతలు, కార్యకర్తలు ఆయన సమక్షంలో భారాసలో చేరారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణకు భాజపా అన్యాయం చేసిందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపైనా విమర్శలు గుప్పించారు. భారాస మొదలుపెట్టిన బసవేశ్వర, సంగమేశ్వర ప్రాజెక్టుల నిర్మాణాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పక్కనపెట్టి జహీరాబాద్ నియోజకవర్గానికి అన్యాయం చేసిందన్నారు. ప్రాజెక్టులు పూర్తయితే జిల్లా మొత్తం సాగునీటితో సస్యశ్యామలం అవుతుందని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. 'సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులు పూర్తి చేయడానికి భారాస పోరాటం చేస్తుంది. తాగు, సాగునీరు కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారాస హయాంలో వచ్చిన నీళ్లు ఇప్పుడు ఎందుకు రావడం లేదు? పాలనా వైఫల్యం, కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. వాళ్ల మోసం ప్రజలకు తెలిసిపోయింది. మళ్లీ వచ్చేది భారాస ప్రభుత్వమే.

## అన్ని వర్గాలను ఆదుకున్న కెసిఆర్

### అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం



**నిజామాబాద్, (క్రైమ్ మిర్రర్):** బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలను ఆదుకున్న ఘనత నాటి సిఎం కెసిఆర్‌దని నిజామాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. కానీ పద్నాలుగు నెలలకే కాంగ్రెస్ మడత చుట్టేసిందని, అభివృద్ధి వెనక్కి పోయిందని అన్నారు. నీళ్లు, కరెంట్ ఇవ్వలేని దుస్థితిలో ఉందన్నారు. తెలంగాణ సమాజంలో అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేస్తున్న ఘనత కేసీఆర్‌దని వేముల అన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ఘనత తెలంగాణలో మాత్రమే అన్నారు. గత పాలకులు 70 ఏళ్లలో చేయని అభివృద్ధిని సీఎం కేసీఆర్ తొమ్మిళ్లలో చేసి చూపించారని పేర్కొన్నారు. తెలంగాణలో కరువును పారదోలేందుకు కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టును చేపట్టారని అన్నారు. దీంతో పాటు మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ వంటి ఆధునిక జలాశయాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. అలాగే భూగర్భ జలాలలు పెరిగాయన్నారు. రైతులకునీరు, రైతుబంధు సాయం వంటివి అందదం,ధాన్యం కొనుగోళ్లు చేపట్టడంతో వారు సుఖంగా ఉన్నారని అన్నారు. కేంద్రం ధాన్యం కొనుగోళ్లకు ముందుకు రాకున్నా కెసిఆర్ ముందుకు వచ్చి ధాన్యం కొనుగోళ్లను చేపట్టారని అన్నారు. దిగుబడి పెంచేందుకు రైతులు ఆధునిక పద్ధతులు అవలంబిం చేలా చేశారని అన్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వీటిని కొనసాగించడం లేదన్నారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ గద్దెనెక్కిందని, ఆ పార్టీ నాయకుల మోసపూరిత మాటలను నమ్మవద్దని ఆయన ప్రజలకు సూచించారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినట్లు తెలిపారు. పేదలు, రైతులకు సంక్షేమ పథకాలు పక్కాగా అందాయని గుర్తుచేశారు. రైతులకు వరికి రూ.500 బోనస్ ఇస్తానని చెప్పిన కాంగ్రెస్ పార్టీ..ఇప్పుడు నోరెత్తడం లేదని విమర్శించారు.

## ఎడిటోరియల్



# సామాజిక సంస్కర్త భగవద్ రామానుజులు

**భగవద్ రామానుజాచార్యులు వెయ్యేళ్ల క్రితమే సమానత్వాన్ని బోధించి గొప్ప సంఘసంస్కర్తగా నిలిచారు. అప్పటికాలమాన పరిస్థితులకు అనుగుణంగా వైష్ణవ ఆలయాల్లో పూజా విధానాలను ఏకీకృతం చేసిన ఘనత రామానుజులవారికే దక్కింది. భారతీయ సనాతనధర్మంలో అద్వైతాన్ని శ్రీ ఆదిశంకరాచార్యులు, ద్వైతాన్ని శ్రీ మధ్వాచార్యులు, విశిష్టాద్వైతాన్ని శ్రీ రామానుజా చార్యులు బోధించి ఆధ్యాత్మిక బీజాలను నాటారు. భగవద్ రామానుజాచార్యులు సాక్షాత్తు ఆదిశేషుని అంశంగా భావిస్తారు. రామానుజాచార్యులు శాస్త్రాన్ని, సంప్రదాయాన్ని పటిష్టంగా అమలుచేసి ఆలయాలను అభివృద్ధి చేశారు. తిరుమల శ్రీవారి ఆలయమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రత్యేకించి దళితులకు చాపకూడు అమలుచేసి వారిని అంటరానితనం నుంచి దూరం చేశారు. వారికి కూడా నారాయణ మంత్రోపదేశం చేశారు.**

శ్రీభాష్యకారుడై, విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని స్థిరముగ నిలిపిన ధీశాలి రామానుజులవారు. కలియుగంలో వేంకటేశుడే గతి అని చాటిన గురువు ఆయన. కొండను ఆదిశేషుడని భావించి మోకాలుతోటే కొండనెక్కిన భక్తి పరుడు. కేవలం మనకే కాక శంఖ చక్రా క్రియాది కార్యాలను స్వామికి చేసి ఆచార్యుడంటే ఇతనే అని అనిపించుకున్న వారు ఆయన. స్వామికి ఊర్ధ్వపుండ్రమును ధరింపజేసి లోకానికి ఆయన శోభను ప్రకాశింప జేసాడు. వేంకటేశ్వరుడిని లోకానికి ప్రకటింపజేసి అక్కడ ఆలయ నిర్వహణను భగవత్ రామానుజులవారు చక్కపరిచారు. కొండపై పూలు స్వామికి తప్ప ఇతరులకు అర్హతలేదు అని నియమం ఏర్పాటు చేసారు. నీలకంఠుడిచే పూజింపబడ్డ నారసింహ మూర్తికి ఆరాధనాలోపం జరగకూడదని శ్రీనివాసుని దివ్య విమానమునకు అభిముఖంగా నారసింహ మూర్తిని ప్రతిష్ఠించారు. దేవాలయం చుట్టు తిన్నని మాడ వీధులను నిర్మించి ఉత్సవములను కొండపై జరిగేట్టు చేసారు. అక్కడ నిత్యారాధనకు అర్చకులని ఏర్పాటు చేసారు. కొండపై మృతకళేబరములకు దహన సంస్కారం జరపరాదు అని నియమం ఏర్పరిచారు. మాడ వీధుల యందు పాదరక్షలు ధరింపరాదని నియమం ఏర్పరిచారు. రామానుజులవారు తిరుమల నంబి వద్ద రోజు రామాయణం నేర్చుచుండగా కొండ క్రింద లక్ష్మణహనుమత్సుగ్రీవాంగద సహితముగా శీరామచంద్ర మూర్తి విగ్రహముగా స్వామి దర్శనమిచ్చాడు. ఆమూర్తికి సీతను జతచేసి ఆరాధన, కళ్యాణము నిత్యంగా జరిగేట్టు నియమం ఏర్పరిచారు. వరాహమూర్తికి ఉత్సవ మూర్తిని ఏర్పరిచి విశేషోత్సవములు జరిగేట్టు నియమం ఏర్పరిచారు. శ్రీనివాసుడికి ఇష్టమైన దివ్య ప్రబంధ గానములని తోమాల సేవగా ఏర్పరిచారు. ఆలయానికి ఎదుట జీయరుకు నివాసం ఏర్పరిచి తానారాధించిన శీరామచంద్ర మూర్తి విగ్రహముగా స్వామి దర్శనమిచ్చాడు. ఆమూర్తికి సీతను జతచేసి ఆరాధన, కళ్యాణము నిత్యంగా జరిగేట్టు నియమం ఏర్పరిచారు. వరాహ మూర్తికి ఉత్సవ మూర్తిని ఏర్పరిచి విశేషోత్సవములు జరిగెట్టు నియమం ఏర్పరిచారు. శ్రీనివాసుడికి ఇష్టమైన దివ్యప్రబంధ గానములని తోమాల సేవగా ఏర్పరిచారు. తిరుమలలో ఆచార విశేష వ్యవస్థల ధర్మ పరిరక్షణకు తగు వ్యక్తులను ధర్మరక్షకులుగా నియమించారు. సర్వలోక హితకరమైన శ్రీమద్రామానుజాచార్యుని దివ్యాజ్ఞ సమస్త దేశములయందు, దిక్కులయందు, అన్ని కాలములయందు అప్రతిహతంగా వర్ధిల్లుతున్నాయి.



# అమరావతి అద్భుత నగరం కావాలి !

అమరావతి సాకారం కాబోతున్నది. ప్రధాని మోడీ పునర్నిర్మాణ పనుల్లో పాల్గొనడం...ఏడాది కాలంగా చంద్రాబు అమరావతి పునర్నిర్మాణానికి అహర్నిశలు కష్టపడడంతో ఆంధ్రప్రదేశ్ కీలక మైలురాయిని చేరుకుంది. నిజానికి జగన్ తన ఐదేళ్ల పదవీకాలంలో అమరావతిని నిర్మించివుంటే చరిత్ర గుర్తించేది. ఇప్పుడు అమరావతి చరిత్రలో జగన్ చోటులేకుండా చేసుకున్నారు. అంతేగాకుండా మూడు రాజధానులు అంటూ ఐదేళ్లు కాలం వెళ్లదీసారు. చంద్రబాబు విజన్‌కు జగన్ ఆలోచనకు ఎంతో వ్యత్యాసం ఉంది. చంద్రబాబును కాదనుకుని ఒక్క ఛాన్స్ అని అభ్యర్థించిన జగన్‌కు పట్టం కట్టడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ఓ పదేళ్లు వెనక్కి పోవడమే గాకుండా అప్పులకుప్పగా మారింది. అప్పులు చేసిన జగన్ ఆంధ్రప్రదేశ్‌ను అంధకారంలో ముంచారు. యువకుడైన జగన్‌కు నిజంగానే మంచి ఆలోచనలు ఉండివుంటే ఎపి భవిష్యత్ మరోలా ఉండేది. విజన్ ఉండాలి. పట్టుదల ఉండాలి. ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా పనులు చేయగలగాలి. బటన్ నొక్కి అప్పులు చేసిన జగన్ విజన్ లేని నేతగానే నిలిచిపోతాడు. ప్రజలు వ్యక్తిగత ప్రయోజనాలతో పాటు సమిష్టి ప్రయోజనాలు కూడా ఆశిస్తారు. విద్య,వైద్యం, నీరు,రోడ్లు వంటి సౌకర్యాలపై ప్రభుత్వాలు ఎప్పుడూ ప్రయత్నాలు సాగుతుండాలి. అందుకే ఇవేవీ లేకపోవడం వల్లనే జగన్ ఐదేళ్ల పాలనలో అనేక అనర్థాలు జరిగాయి. ప్రజలపై అప్పుల భారం పడింది. అందుకే మళ్లీ అమరావతిని రాజధానిగా పునర్నిర్మిస్తామని తెలుగుదేశం కూటమి హామీ ఇచ్చింది. అధికారంలోకి రావడంతో అది సాకారం కాబోతున్నది. గత పదేళ్లుగా రాజధాని అన్నది లేకుండా పోయింది. అమరావతిని దెబ్బతీసిన జగన్ చరిత్రలో నిలిచిపోతారు. రాజధాని లేకుండా చేశారు. జగన్ ఐదేళ్ల పాలనా కాలంలో ఎపి రాజధాని ఏది అని అడిగితే చెప్పే పరిస్థితి లేకుండా పోయింది. మూడు రాజధానులా అంటే అదీ లేదు. తలలేని మొండెంలా ఆంధ్రప్రదేశ్ గత ఐదేళ్లుగా కొనసాగింది. జగన్ అధికారంలోకి వస్తే ఇలాంటి దుర్గతి వస్తుందని ఎవరుకూడా ఊహించి ఉండలేదు. అభివృద్ధి వికేంద్రీకణ వేరు..రాజధాని వేరు అన్న స్పృహలో లేకుండా జగన్ పాలన సాగించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన పలువురు రైతులు, మహిళలు కోర్టులు చుట్టూ తిరగడంతోనే సరిపోయింది. కేసులతో వారిని కోర్టులకే పరిమితం చేస్తే ఇక ఉద్యమంలో కనిపించరన్న ఎత్తుగడతో జగన్ ఎపిని అందకారంలోకి నెట్టారు.రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా అన్న చందంగా కేసులకు కొదవ లేకుండా పోయింది. జగన్ తన ఐదేళ్ల పాలనాకాలంలో కనీసం రైతులతో మాట్లాడ కుండా, వారి అభిప్రాయాలు తెలుసుకోకుండా తీసుకున్న నిర్ణయం కారణంగా ఎపి తీవ్రంగా నష్టపోయింది. మొత్తంగా అస్తవ్యస్థ పాలన సాగించారు. హైదరాబాద్ హైటెక్ సిటీ నిర్మాణ సమయంలో చంద్రబాబు నిర్ణయంతో ఇప్పుడు హైదరాబాద్ ఎలా అభివృద్ధిలో పెనవేసుకు పోయిందో కళ్లకు కనిపిస్తోంది. రేపటి అమరావతిలోనూ ఇదే కనిపిస్తుంది. విభజనకు గురైన 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనివార్యంగా ఇప్పుడు కొత్త రాజధానికి శ్రీకారం చుడుతోంది. ఓ ఐదేళ్ల తరవాత అమరావతితో రూపురేఖలు మారుతాయి. భారత్‌లో ఓ అద్భుత నగరం ఆవిష్కృతం అవుతుందనడంలో సందేహం అవసరం లేదు. ఉమ్మడి ఎపిలో హైదరాబాద్ అనేది తెలుగు వారికి ఒక విద్యా, వ్యాపార, నివాస, ఉపాధి వనరుగా మారిపోయింది. విశాఖపట్నం, విజయవాడ ఆ స్థాయి నగరాలు కావు కనుకనే చంద్రబాబు కొత్త రాజధానికి శ్రీకారం చుడుతున్నారు. చంద్రబాబును తిట్టి పోసుకుంటున్న వారే రేపు స్తుతిస్తారు. విశాలమైన సముద్ర తీరంతో పాటు, పలు విమానాశ్రయాలు, ఓడరేవులు ఉన్న ఎపి ఇక అమరావతితో మరింతగా అలరారడం ఖాయం. హైదరాబాద్ లాంటి విస్తృత అవకాశాలు గల ఒక నగరం ఆంధ్రకు లేని లోటును

అమరావతి తీర్చనుందనడంలో సందేహం లేదు. అంతేకాదు అంతర్జాతీయనగరంగా హైదరాబాద్÷–కు పోటీగా విస్తరిస్తుందనడంలోనూ సందేహం అవసరం లేదు. నిజానికి జగన్ అధికారంలోకి రాకుండా ఉండివుంటే ఈపాటికి అమరావతి సాక్షాత్కరించేది. అమరావతి అంటే... లక్షలాదిగా నివసించే ప్రజలు, ప్రపంచస్థాయి పెద్ద పెద్ద వ్యాపార, వాణిజ్య భవనాలు, పబ్లిక్ పార్క్‌లు, వినోద కేంద్రాలు, ఐకానిక్ నిర్మాణాలు, సువిశాలమైన రహదారులు, నైట్ లైఫ్ వినోద కార్యకలాపాలు అందించే సఫారీ టూర్ల వెసులుబాట్లు, టూరిస్ట్ ఆకర్షణలు. ఇవేగాక అంతర్గత రవాణా సదుపాయాలువంటివన్నీ అందుబాటులోకి వస్తాయి. అనేక సదుపాయాల సముదాయంగా అమరావతి పేరిట ఒక మహానగరం నిర్మించాలన్న చంద్రబాబు నాయుడు సంకల్పం అభినందనీయం. ప్రపంచంలో అనేక నగరాలను తిరిగి, అధ్యయనం చేసిన అనుభం చంద్రబాబుది. ఆయన తన రాజకీయ జీవితం కన్నా తన పేరు చిరస్థాయిగా నిలవాలని ఆకాంక్షించే వ్యక్తి. చంద్రబాబు దార్శనికుడు కావడం వల్ల ప్రపంచ స్థాయి నగరంగా 'అమరావతి'కి బలమైన పునాదులు వేస్తున్నారు. తన దార్శనికతతోనే అమరావతిని ఓ అద్భుత వాణిజ్య నగరంగా తీర్చిదిద్దే పనిలో ప్రధానిని ఆహ్వానించి పునాది వేయించడం,పునరావిష్కృతం చేయడం చరిత్రలో నిలిచే మహోజ్వల ఘట్టం. ఇది పూర్తిగా సాకారం కావడానికి కనీసం ఓ దశాబ్ద కాలం పట్టవచ్చు. అప్పటి వరకు చంద్రబాబును ప్రలజు ఆదరిస్తే ఎపిని అగ్రభాగాన నిలబెట్టే ప్రయత్నం చేస్తారు. చంద్రబాబు నాయుడు దార్శనికతకు సజీవ సాక్ష్యంగా చరిత్రలో అమరావతి నగరం నిలిచిపోతుంది. కృష్ణా పరివాహక ప్రాంతంకావడం నీటికొరత లేకుండా అమరావతి అలరారుతందనడంలో సందేహం లేదు. అమరావతి భారతదేశంలో అద్భుత నగరంగా నిలిచిపోతే తెలుగువారందరికీ గర్వకారణమే.

## కాశ్మీర్‌లో విస్తృత గాలింపు చర్యలు

### ముస్తాక్ ఇంట్లో విరివిగా సోదాలు

పహల్గాం దాడి తర్వాత కశ్మీర్‌లో భద్రతా దళాలు గాలింపు చర్యలను వేగవంతం చేశాయి. ఇప్పటికే తప్పించుకున్న నలుగురు ముష్కరుల కోసం గాలింపు చేపట్టిన బలగాలు, వారి మూలాలను ఆరా తీస్తున్నాయి. తాజాగా ఐసీ 814 విమానాన్ని హైజాక్ చేసిన అల్ ఉమర్ ముజాహిద్దీన్ చీఫ్ ముష్తాక్ అహ్మద్ జర్గర్‌ను ఉగ్రవాదులు విడిపించిన నేపథ్యంలో అతని ఇంట్లోను భద్రతా దళాలు సోదాలు చేశాయి. ప్రస్తుతం అతడు పాకిస్థాన్‌లో ఉంటున్నాడు. కీలక ఆధారాల కోసం సోదాలు చేపట్టారు. గత వారం 60 ఇళ్లపై ఎన్ఐఏ బృందాలు దాడులు నిర్వహించాయి. ఈసందర్భంగా మొత్తం ఇప్పటివరకు 1900 మందిని ప్రశ్నించాయి. పహల్గాం దాడికి సంబంధించి సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేసేందుకు ఎన్ఐఏ అత్యాధునిక విధానాలు వినియోగిస్తోంది. శాటిలైట్ ఇమేజ్‌లు, డ్రోన్ దృశ్యాలు, బాధితులు, గుర్రపు స్వారీ ఆపరేటర్ల నుంచి సమాచారం సేకరిస్తోంది. దీంతోపాటు– దాడి జరిగిన ప్రదేశాన్ని హైరిజల్యూషన్ 3డీ మోడల్‌ను కూడా తయారుచేస్తున్నట్లు– తెలుస్తోంది. ఈ మోడల్ దర్యాప్తును కోర్టులో విచారణకు ఉపయోగించనుంది. ఘటనా స్థలం నుంచి ఇప్పటివరకు 40 ఖాళీ తూటాలను దర్యాప్తు బృందాలు స్వాధీనం చేసుకొన్నాయి. అంతేకాదు.. మొబైల్ టవర్స్ నుంచి పాత డేటాను మొత్తం దర్యాప్తు బృందాలు వెలికితీస్తున్నాయి. బైసరన్ లోయలో పర్యాటకులను హత్య చేయాలన్న పథకాన్ని ప్రాథమికంగా లష్కరే తోయిబా రూపొందించిందని జాతీయ దర్యాప్తు సంస్థ ప్రాథమికంగా నిర్ధరణకు వచ్చింది. దీనికి ఐఎస్ఐ ఆపరేటివ్‌లు సాయం చేయగా.. దీనికి పాక్‌లోని లష్కరే ప్రధాన కార్యాలయంలో తుదిరూపు వచ్చింది. ఈ మొత్తం దాడికి లష్కరే ఉగ్రవాది హాషీమ్ మూసా, అలీభాయ్‌లు కేంద్రంగా నిలిచినట్లు అంచనా వేసింది. వీరిద్దరూ పాక్ జాతీయులే. ఈ ఉగ్రవాదులకు 2024లో జరిగిన గగనగర్ ఉగ్రదాడితో సంబంధం ఉందని దర్యాప్తు బృందాలు బలంగా విశ్వసిస్తున్నాయి. అయితే వీరు చీనాబ్ లోయ వైపు నుంచి వచ్చి ఉండనందున, అటువైపు వెళ్లి ఉండకపోవచ్చని భావిస్తున్నాయి. ఇకపోతే ?వరుసగా 8వ రోజు కూడా పాక్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. అంతర్జాతీయ సరిహద్దుల వెంట కాల్పులు జరిపింది. వీటిని భారత్ బలంగా తిప్పికొట్టింది. దీంతోపాటు సరిహద్దుల వెంట ఉన్న బంకర్లను శుభ్రం చేసి.. స్థానికులు ఆశ్రయం పొందేందుకు వీలుగా సిద్ధం చేస్తున్నారు.

# రారెత్తిస్తున్న ఎండలు

## బయటకు రావడానికే జంకు

జిల్లాలో రాష్ట్రంలోనే రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దాదాపు 42డిగ్రీలకుఎ చేరువలో నమోదు అవుతున్నాయి. దీంతో ప్రజలు బయటకురావడానికే జంకుతున్నారు. వేడి, ఉక్కపోత ఉండటంతో బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఎండవేడిమితో అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. పని నిమిత్తం ఎండలో బయట వెళ్లినప్పుడు తప్పనిసరిగా రక్షణ కవచాలు ధరించాలని, కళ్లకు రక్షణగా కళ్లద్దాలు, నెత్తిన టోపీ, వేడిగాల్పుల నుంచి చెవులు, ముక్కుకు రక్షణగా రుమాలు కట్టుకోవాలని చెబుతున్నారు. వడదెబ్బ తగలకుండా ఎక్కువ నీరును విడతల వారీగా తాగాలని, పుచ్చకాయలు, కొబ్బరినీళ్లు, పండ్లరసాలు ఎక్కువగా తీసుకోవాలని పేర్కొంటున్నారు. ఓఆర్ఎస్ పొట్లాలు దగ్గర తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లినా ఎండ వేడి నుంచి తట్టుకునేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. మే నెలలో వడగాల్పులు ఎక్కువగా వీచే అవకాశాలు ఉన్నాయని అధికారులు భావిస్తున్నారు. తీవ్రమైన ఎండలతో రహదారులన్నీ నిర్మానుష్యంగా మారి ఎడారిని తలపింపజేస్తున్నాయి. కోల్‌బెల్ట్ ఏరియాలు ఎండలు మండుతున్నాయి. రామగుండం, పెద్దపల్లి, గోదావరిఖని తదితర ప్రాంతాల్లో ప్రజలు అల్లాడుతున్నారు. ఉదయం ఎనిమిది దాటితేనే ఎండలు భగ్గుమంటున్నాయి.. నాలుగు రోజులుగా భానుడు తీవ్రరూపం దాల్చుతున్నాడు.. పది దాటితే బయటికి వెళ్లాలంటేనే జనాలు జంకుతున్నారు. దీంతో ఉక్కబోతతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. మధ్యాహ్నం వేళ ప్రధాన రోడ్లన్నీ నిర్మాణుష్యంగా మారుతున్నాయి. ముస్ముందు



ఉంచుకుంటే ఉత్తమం. వృద్ధులు, గర్భిణులు, బాలలు ఎండలో వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. దీంతో చాలామంది తమ పనులు వాయిదా వేసుకుంటున్నారు. ఎండ లేని సమయంలో అంటే ఉదయం 9 లోపు, సాయంత్రం 6 తర్వాత తమ పనులు చేసుకోవడానికి ప్రణాళిక రూపొందించుకుంటున్నారు. ఎప్రిల్‌లోనే మండుతున్న ఎండలు మే

నాటికి ఎలా ఉంటాయోనన్న భయం సర్వత్రా వ్యక్తమవుతున్నది. వచ్చే వారంలో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మేరకు నమోదయ్యే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. గత మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను దాటుతున్నాయి. రోజంతా భానుడు ప్రతాపం చూపిస్తుండడంతో సాయంత్రం 6 గంటల వరకు వేడి గాలులు వీస్తున్నాయి. సూర్యుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ముఖ్యంగా వాతావరణం ఒక్కసారిగా వేడెక్కుతుండడంతో నగరంలోని ప్రధాన రహదారులన్నీ మధ్యాహ్నం నిర్మానుష్యంగా మారుతున్నాయి. అనునిత్యం రద్దీగా ఉండే టవర్‌సర్కిల్‌తో పాటు, ఇతర ప్రాంతాలు వెలవెలబోతున్నాయి.

# కరెంట్ వైర్లతో కష్ట కాలమే..

## గుబురు చెట్ల నడుమ పొంచి ఉన్న విద్యుత్ ప్రమాదం..

## పట్టించుకోని అధికారులు... రోజులు గడుపుతూ నిర్లక్ష్యం..





మర్రిగూడ(క్రైమ్ మిర్రర్): కరెంట్ వైర్లతో కష్టకాలమే ఏర్పడింది వట్టిపల్లి గ్రామ పంచాయతీ నందు.. ఎగురితే అందే కరెంట్ తీగలతో గ్రామస్థులు అవస్థలు పడుతున్నారు.. గ్రామంలోని వట్టిపల్లి యూపిఎస్ పాఠశాల బయట చెట్ల నడుమ ప్రమాదంగా మారింది విద్యుత్ సరఫరా.. వర్షాలు భారీగా పడి చెట్లను తాకినా, ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడింది స్కూల్ పరిసర ప్రాంతాలలో.. ఇదే కాకుండా గ్రామంలో ఆయా ప్రదేశాల నందు వృక్షాల నడుమ కరెంట్ స్తంబాలు, వైర్లు ఉందటంతో గ్రామస్థులు భయందోళనకు గురి అవుతున్నారు.. ఏ క్షణాన ఏ ప్రమాదం జరుగుతుందో అని బేంబేలెత్తిపోతున్నారు.. ఇట్టి విషయాన్ని గ్రామస్థులు సంబంధిత అధికారులకు, గ్రామ పంచాయతీ అధికారులకు చెప్పినప్పటికి, ఎక్కడ వేసిన గొంగడి అక్కడే వేసినట్లుగా వ్యవస్థ తయారైందని పెద్దలు అంటున్నారు..!? ఆయా సందర్భాలలో ఈ అంశం తెర మీదికి తెచ్చినప్పటికి, అధికారులు పట్టించుకోకపోవడానికి గల కారణాలు ఏంటనేది అంతు చిక్కడం లేదు.. ఏదో ఒక ప్రమాదం జరిగే వరకు అధికారులు చలించకుండా, ఉంటారా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.. గ్రామంలో వెంటనే మరమత్తు చర్యలు చేపట్టాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు..

**అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు- శిరసవాడ బిక్షం..**

గ్రామ స్థాయిలో ఉన్న సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు, శిరసవాడ బిక్షం అన్నారు.. కరెంట్ వైర్లతో గ్రామంలో ప్రమాదం ఉందని పలుమార్లు అధికారులకు తెలిపినప్పటికి, ఇవేమి సంబంధం లేదనట్లు పవర్ సప్లై అధికారులు వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు.. ప్రమాదం జరిగితే తప్ప బాధ్యత గుర్తుకు రాదా అంటూ ప్రశ్నించారు.. వెంటనే మరమత్తు చర్యలు చేపట్టి, చెట్ల నడుమ వైర్లు లేకుండా చూడాలని ఉన్నత అధికారులను ఈ సందర్భంగా ఆయన కోరారు..

# కేసీఆర్ కళాభారతి పేరు తొలగింపుపై బీఆర్ఎస్ ఆగ్రహం

## పేరు తొలగించకుండా అభివృద్ధిపై దృష్టి పెట్టండి: భాస్కర్ రావు హెచ్చరిక





మిర్యాలగూడ, మే 2 (క్రైమ్ మిర్రర్ ): మిర్యాలగూడ పట్టణంలోని "కేసీఆర్ కళాభారతి" అనే ప్రభుత్వ సాంస్కృతిక కేంద్రం నుంచి "కేసీఆర్" అనే పేరును తొలగించడంపై బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా స్పందించారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కళాభారతి ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ, "మిర్యాలగూడలోని సాంస్కృతిక అభివృద్ధి కోసం రూ.10 కోట్లతో ఈ కళాభారతిని బీఆర్ఎస్ హయాంలో నిర్మించాం. 2006లో శంకుస్థాపన అయినప్పటికీ నిర్మాణం పూర్తికాకపోయింది. నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే ఈ నిర్మాణానికి ఊపొచ్చింది. పలుమార్లు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లను కలసి స్థితిగతులు వివరించి, నిర్మాణాన్ని పూర్తి చేయించాం," అని తెలిపారు. 2023 అక్టోబర్ 2న మంత్రులు కేటీఆర్, జగదీష్ రెడ్డి కళాభారతిని ప్రారంభించారని గుర్తు చేశారు. "ఇప్పుడు అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిన పాలకులు పేర్ల మార్పులపై దృష్టి పెట్టడం విచారకరం. నా హయాంలో రూ.973 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలవబడ్డాయి. వాటిని పూర్తిచేయడంపై దృష్టి పెట్టాలి," అంటూ భాస్కర్ రావు ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. అలాగే, యాదాద్రి థర్మల్ ప్లాంట్‌లో 573 మందికి ఉద్యోగం కల్పిస్తామన్న హామీని గుర్తు చేస్తూ, కేవలం 116 మందికే ఉద్యోగాలు కల్పించి మిగతావారిని విస్మరించారని విమర్శించారు. నిరసన అనంతరం మున్సిపల్ కార్యాలయం, సబ్ కలెక్టర్ కార్యాలయం, డీఎస్పీ కార్యాలయాల్లో వినతిపత్రాలు సమర్పించారు. తొలగించిన పేరును తిరిగి యధావిధిగా పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, దుర్గంపూడి నారాయణరెడ్డి, యడవెల్లి శ్రీనివాసరెడ్డి, ఎండి. మోహ్సిన్ అలీ, డి. చిట్టిబాబు నాయక్, మట్టపల్లి సైదయ్య యాదవ్, ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.




# డాక్టర్లు డుమ్మా..

## వైద్యుల నిర్లక్ష్యంపై శాఖాపరమైన చర్యల కోసం సబ్ కలెక్టర్ లేఖ

మిర్యాలగూడ, క్రైమ్ మిర్రర్ మే 2: మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ ముందస్తు అనుమతి లేకుండా హాజరుకాని ఎనిమిది మంది వైద్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్. గురువారం ఒక రోగి ఫోన్ చేసి ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది లేరని సమాచారం ఇవ్వగా, సబ్ కలెక్టర్ తక్షణమే ఆసుపత్రికి చేరుకుని హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. ఆసుపత్రిలో మొత్తం 43 మంది వైద్యులలో ఎనిమిది మంది ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా విధులకు రాకపోయినట్టు లేఖలో పేర్కొన్నారు. ఉపస్థితి రాని వైద్యుల్లో జనరల్ ఫిజిషియన్లు భానుప్రసాద్, ప్రసూన్, పల్మనాలజిస్ట్ రోహిత్, అనస్తీషియాలజిస్ట్ సంతోష్ కుమార్, గైనకాలజిస్ట్ స్పందన, సైకియాట్రిస్టులు విజయ్ కుమార్, విరజ్, ఆప్తాల్మలజిస్ట్ ప్రజ్ఞారెడ్డి ఉన్నారు. అలాగే, ఆసుపత్రిలో పర్యవేక్షణ లోపం కారణంగా వైద్యులు, సిబ్బంది విధులను సమర్థవంతంగా నిర్వర్తించకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సబ్ కలెక్టర్ లేఖలో తెలిపారు. రెఫరల్ ఆసుపత్రిగా ఉన్న మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి వందలాది మంది రోగులు వస్తుండగా, వైద్యుల గైర్హాజరీ రోగులపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు.



# చెరువుల సుందరీకరణకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటా

## కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి, మే 02 (క్రైమ్ మిర్రర్) : చెరువుల చెరువుల సమీపంలో ఉన్న పేద ప్రజలకు న్యాయం చేపట్టాలని హైడ్రా అధికారులతో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సమావేశమయ్యారు. అనంతరం నల్లచెరువు వద్ద అధికారులతో చెరువును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు, పట్టాదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వారికి తగిన న్యాయం చేస్తూ టీడీఆర్ విషయంలో గానీ సరిహద్దుల విషయంలో కానీ ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. నిరుపేదలకు ఎవరికి ఇబ్బంది కలగకుండా పనులు చేపట్టాలని తెలిపారు. చెరువులు సుందరీకరణకు తాను ఎప్పుడూ కట్టుబడి ఉంటానని, చెరువులు బాగుంటేనే ఊరు బాగుంటుందని, భూగర్భ జలాలు పుష్కలంగా ఉంటే మానవాళి మనుగడ సుభిక్షంగా ఉంటుందని గుర్తు చేశారు.

# కిల్ బట్టర్ బేక్ బ్యాటర్ బేకరీని ప్రారంభించిన గొట్టిముక్కల వెంకటేశ్వరరావు



కూకట్ పల్లి, మే 02 (క్రైమ్ మిర్రర్) : కూకట్ పల్లి వెంకట్రావునగర్ లో శ్వేతాసుధీర్ వెలుగోటి నూతనంగా ఏర్పాటు చేసిన కిల్ బట్టర్ బేక్ బ్యాటర్ బేకరీని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గొట్టిముక్కల వెంకటేశ్వర రావు మాట్లాడుతూ నేటి యువత ప్రభుత్వంపై ఆధారపడకుండా స్వయం ఉపాధిని పెంపొందించుకోవడం ద్వారా అభివృద్ధి చెందవచ్చని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువతకు రాజీవ్ యువ వికాసం లాంటి స్కీమ్స్ ని ప్రవేశపెట్టిందని దానిని సద్వినియోగపరుచుకోవాలని అన్నారు. ఈ బేకరీని ఏర్పాటు చేసిన శ్వేతాసుధీర్ వెలుగోటి ని అభినందించారు.

# అక్షర నాగ జోస్మిత ను అభినందించిన ఆప్ నేత పసుమర్తి



ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) : ఖమ్మం జిల్లా నేలకొండపల్లికి చెందిన బాబాయ్ హొటల్ నరేష్ –చాముండేశ్వరి ల కుమార్తె అక్షర నాగ జోస్మిత పదో తరగతి ఫలితాల్లో 576 మార్కులు సాధించడంతో వాసవి సేవ సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఆమ్ ఆద్మీ పార్టీ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ పసుమర్తి శ్రీనివాస్ అభినందించారు. బహుమతి ప్రధానం చేశారు. ఇంటర్ లో సైతం మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు.

# 30 రేషన్ దుకాణాల కోసం వ్రాత పరీక్షలు

## 319 మంది అభ్యర్థులు పోటీలో

## కెఎన్ఎం డిగ్రీ కాలేజీలో ఉదయం 11 గంటల నుండి పరీక్ష

## పరీక్షకు హాజరయ్యేవారు హాల్ టికెట్, గుర్తింపు పత్రం తీసుకురావాలి

## తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూ భాషల్లో మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు

## ప్రజాప్రతినిధుల సిఫార్సులు ఉంటే అనర్హత

మిర్యాలగూడ, క్రైమ్ మిర్రర్ : మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న 30 ప్రభుత్వ చౌక ధర దుకాణాల డీలర్ పోస్టులకు ఈ నెల 18న వ్రాత పరీక్ష నిర్వహించనున్నారు. స్థానిక కెఎన్ఎం డిగ్రీ కళాశాలలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ఈ పరీక్ష జరుగుతుందని సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ తెలిపారు. ఈ పోస్టులకు మొత్తం 319 మంది దరఖాస్తు చేసుకున్నారని, నియామక ప్రక్రియ జి.ఓ. 20, తేదీ 6-9-2018 ప్రకారం జరుగుతోందన్నారు. అభ్యర్థులు ఉదయం 10:30 కల్లా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఆలస్యంగా వచ్చిన వారికి అనుమతి ఉండదని హెచ్చరించారు. వ్రాత పరీక్ష 80 మార్కులకు ఉంటుంది. మల్టిపుల్ చాయిస్ విధానంలో ఉండే ప్రశ్నలు తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూ భాషల్లో ఉంటాయి. నెగెటివ్ మార్కింగ్ ఉండదని తెలిపారు. ప్రశ్నలు ప్రధానంగా ప్రజా పంపిణీ వ్యవస్థ, రికార్డు నిర్వహణ, పౌర సరఫరాల వ్యవస్థ, జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్, బేసిక్ మ్యాథ్స్ అంశాలపై ఉంటాయని వివరించారు. వ్రాత పరీక్ష తర్వాత మౌఖిక పరీక్ష కూడా ఉంటుందని తెలిపారు. అభ్యర్థులకు ఈ నెల 5 నుండి 15వ తేదీ మధ్య సంబంధిత తహసీల్దార్ కార్యాలయం నుండి హాల్ టికెట్లు పంపిణీ చేయబడతాయని చెప్పారు. హాల్ టికెట్ తో పాటు ఆధార్, ఓటరు ఐడి, డ్రైవింగ్ లైసెన్స్ లేదా పాన్ కార్డు వంటి గుర్తింపు పత్రాలలో ఏదో ఒకటి తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. అంతేకాక ప్రజాప్రతినిధులు లేదా అధికారులు సిఫార్సు చేస్తే ఆయా అభ్యర్థులను అనర్హులుగా పరిగణిస్తామని సబ్ కలెక్టర్ స్పష్టం చేశారు.






## ఆరెగూడెంలో ఘనంగా మేడే వేడుకలు

ఖమ్మం (క్రైమ్ మిర్రర్) : ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం అరెగూడెం గ్రామంలో సిఐటియు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దొనకొండ ఉపేందర్ షేక్ సైదులు కే నాగేశ్వరరావు ఉపేందర్ నాగేశ్వరరావు జి శ్రీను టి చందర్రావు రేగళ్ల ఉపేందర్ ఏ శీను నాగేశ్వరరావు ఆంజనేయులు చిలువేరు ఆంజనేయులు డి వినయ్ మాజీ గ్రామ సర్పంచ్ దోనకొండ రామకృష్ణ కణతాల వెంకటేశ్వర్లు సిఐటియు మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పెరోల్‌పై వచ్చి, గత ఆరు సంవత్సరాలుగా అజ్ఞాతంలోకి వెళ్లి, శిక్షను తప్పించుకొని తిరుగుతున్న జీవిత ఖైదీని పట్టుకొన్న కోదాడ డివిజన్ పోలీసులు



కోదాడ మే 02 ( క్రైమ్ మిర్రర్): సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన ప్రెస్ మీట్ నందు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు హాజరైన అదనపు ఎస్పి నాగేశ్వరరావు, కోదాడ డివిజన్ DSP శ్రీధర్ రెడ్డి, హుజూర్నగర్ CI చరమంద రాజు, మఠంపల్లి SI రాజు, ఐటీ కోర్ RSI రాజశేఖర్. కేసు పూర్వపరాలు సూర్యాపేట జిల్లా, కోదాడ పోలీస్ డివిజన్, మఠంపల్లి గ్రామానికి చెందిన బొడ్డు తిరుపతి, 31 సంఎ రాలు,, అను అతను 2012 సంవత్సరంలో, రాచకొండ (అప్పటి సైబరాబాద్) కమిషనరేట్ లోని వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యకిని దారుణంగా హత్య చేసిన కేసులో (క్రైం నంబర్ 427/2012) ప్రధాన నిందితుడిగా అరెస్టయ్యాడు. ఆ తదుపరి, 2015 లో రంగా రెడ్డి జిల్లా 3 వ అదనపు సెషన్స్ కోర్టు వారు, విచారణ అనంతరం, సదరు తిరుపతికి జీవిత ఖైదు శిక్షను విధించటం జరిగింది. ఆ తర్వాత అట్టి శిక్షను అమలు చేసేందుకు, సదరు తిరుపతిని చర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించటం జరిగింది. అక్కడ జైల్లో %జ% క్లాస్ ఖైదీగా శిక్షను

**అనుభవిస్తున్న బొడ్డు తిరుపతి**

(శిక్షా ఖైదీ నంబర్ 4358) 2019 ఆగస్టు 17వ తేదీన ముప్పై రోజుల పెరోల్ పై విడుదల కావటం జరిగింది. పెరోల్ అనంతరం తిరిగి చర్లపల్లి జైలకు తిరిగిరాకుండా, కోర్టు విధించిన శిక్షను గౌరవించకుండా, సదరు బొడ్డు తిరుపతి, కావాలనే చట్టం నుండి గత ఆరు సంవత్సరాల నుండి తప్పించుకొని తిరుగుతున్నాడు .ఈ పరారీలో ఉన్న ఘటనపై చర్లపల్లి జైలు సూపరింటెండెంట్ నివేదిక ఆధారంగా, మట్టంపల్లి పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్ 31/2024, సెక్షన్ 224 IPC ప్రకారం కేసు నమోదు చేశారు. చాలా కాలం నుండి పెండింగ్ లో ఉన్న ఈ కేసు విషయంలో సూర్యాపేట జిల్లా ఎస్పి శ్రీ కె. నరసింహ, IPS గారి ఆదేశాల మేరకు, కోదాడ డివిజన్ డీఎస్పీ (SDPO) శ్రీ ఎం. శ్రీధర్ రెడ్డి గారు ఈ కేసు వివరాలను తిరిగి క్షుణ్ణంగా పరిశీలించి, కొన్ని ఆధారాలను సేకరించి, అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని, ఐటీ విభాగానికి చెందిన ఆర్ఎస్ఐ రాజశేఖర్ గారి సహకారంతో ఆధునిక డేటాబేస్‌లు, ట్రాకింగ్ సిస్టమ్లు, నిఘా పద్ధతులను వినియోగించి నిందితుడి ఆచూకీ కనుగొన్నారు. చివరకు, గుంటూరు జిల్లాలో నిందితుడు ఉన్నట్లు నిర్ధారణ కావడంతో, కోదాడ డి యస్ పి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక పోలీస్ బృందం, సీఐ చరమంద రాజు, ఎస్ఐ బాబు, కానిస్టేబుల్ 3139 ఎం. రామరావు, కానిస్టేబుల్ 3376 శంబయ్య గారితో కలిసి నిందితుడు బొడ్డు తిరుపతిని గుంటూరు పట్టణంలో అరెస్ట్ చేశారు. వివరణాత్మక విచారణలో, నిందితుడు సదరు బొడ్డు తిరుపతి, తన అసలైన గుర్తింపును పూర్తిగా మార్చుకుని, తన స్వగ్రామం మరియు కుటుంబ సభ్యుల నుండి పూర్తిగా సంబంధాలను ఆపివేసి, జీవిస్తున్నట్లు గుర్తించారు. అతను గుంటూరులోని ఓ హోటల్లో పని చేస్తూ, స్థానికంగా ఉండే ఓ మహిళను కూడా వివాహం చేసుకుని అక్కడే స్థిరపడ్డాడు. ఎటువంటి ఆధారాలను తన వద్ద ఉంచుకోకుండా, తన గతాన్ని పూర్తిగా రహస్యంగా ఉంచిన విధంగా జీవిస్తూ పోలీసులకు చిక్కకుండా ఉండేందుకు ప్రయత్నించాడు. సూర్యాపేట జిల్లా, కోదాడ డివిజన్ పోలీసులు చేసిన ప్రత్యేక కృషితో నిందితుడిని పట్టుకొన్న ఈ ఘటన తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ వృత్తి నైపుణ్యత, కృషి, పట్టుదల మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడంలో ఒక ఉదాహరణగా నిలిచింది. భగా పని చేసిన అధికారులకు ఎస్పి గారు రివార్డ్ అందించారు.

# ప్రాచీన కళలకు ప్రాణం పోస్తున్న కళాకారులు....!

## కర్మల్ గూడ గ్రామంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ జీవిత చరిత్ర బయలునాటక ప్రదర్శన

## నాటకంలో ప్రధాన ఘట్టం ఎల్లమ్మను తండ్రి జాడను చెప్పమని వేధిస్తున్న పరశురాముడు

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం,కుర్మల్ గూడ గ్రామ కళాకారులు శ్రీ రేణుక ఎల్లమ్మ జీవిత చరిత్ర అను గొప్ప నాటకాన్ని ప్రదర్శించిన కుర్మల్ గూడ గ్రామ కళాకారులు తరతరాలనుండి గ్రామాల్లో అనవాయితీగా వస్తున్న సంప్రదాయం.ప్రాచీన కళలకు ప్రాణం పోస్తు కళామా తల్లిని బ్రతికిస్తూ వివిధ రకాల నాటకాలను ప్రదర్శిస్తూ సనాతన ధర్మాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్న కళాకారులు. గత మూడు రోజులుగా కర్మలో గూడలో శ్రీ రేణుకా ఎల్లమ్మ జీవిత చరిత్ర ఆధారంగా బయలు నాటకాన్ని బ్రదర్శించరు ఈ నాటకానికి దర్శకత్వం వహిస్తున్న పల్లె సాయిబాబా గౌడ్ గత మూడు నెలలుగా గ్రామంలోని కళాకారులకు ఎల్లమ్మ జీవిత చరిత్ర ను పాట రూపంలో నేర్పించి మంగళ వారం నుండి కుర్మల్ గూడ గ్రామంలో ప్రదర్శిస్తున్నారు. ఈ నాటకంలో ప్రధాన ఘట్టం పరశురాముడు తన తండ్రి జాడను చెప్పమని ఎల్లమ్మను చిత్ర హింసలు పెడుతూ నానా ఇబ్బందులు పేడుతుంటే ఆ హింసలకు తాళలేక ఎల్లమ్మ ఒక బైడ్ల వారి. ఇంటికి వెళ్లి లందలో దాచుకుంటుంది. చివరికి పరశురాముడు,తన చెల్లెలు సిరియాల గౌరమ్మ భార్యాభర్తలుగా బైడ్లవారి వేషంలో వెళ్ళి ఎల్లమ్మను బయటకు తీసుకొచ్చి తన తండ్రి జాడను ఇప్పటికైనా చెప్పమని వెంట పడుతూ. చివరికి తండ్రిజడను ఎల్లమ్మ దేవి చెప్పిన వెంటనే పరశు రాముడు శాంతిస్తాడు. ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ సెల్ ఫోన్లను వాడుతు... యువత జీవితాలను నాశనం చేసుకునే కంటే సనాతనధర్మాన్ని పిల్లలకు బోధిస్తూ వారికి ఆధ్యాత్మిక సాంప్రదాయాలను నేర్పించడం అభినందిస్తున్నామని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు ఈ రేణుకా ఎల్లమ్మ జీవిత చరిత్ర నాటకాన్ని తిలకించడానికి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## అతివేగంతో కారుని నడిపి నిండు ప్రాణం బలిచేసుకున్న యువకుడు

### ఔటర్ రింగ్ రోడ్డుపై రోడ్డు ప్రమాదం డ్రైవర్ తిరుమలేష్ మృతి



**మహేశ్వరం ప్రతినిధి క్రైమ్ మిర్రర్):** ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో బొంగులూరు గ్రామ పరిధిలో ఔటర్ రింగ్ రోడ్డుపై రోడ్డు ప్రమాదం జరిగినది .ప్రమాదంలో కారు నెంబర్ %ఋ. 07.ఖఖ%.8799 గల దానిని నడుపుతున్న డ్రైవర్ దండుగుల తిరుమలేష్ తండ్రి లేట్ పాండు,వయసు: 30 సంవత్సరాలు, వృత్తి: కారు డ్రైవర్ శుక్రవారం ఉదయం 6 గంటల సమయంలో ఔటర్ రింగ్ రోడ్డుపై ఎగ్జిట్ 12 సమీపం లోఉన్న 111 కిలోమీటర్ బోర్డ్ దగ్గరకు రాగానే తిరుమలేష్ నడుపుతున్న కారును అతివేగంగా,అజాగ్రత్తగా నడిపి తన కారు ను డివైడర్ను ఢీకొట్టడంతో కారు పల్టీలు కొట్టడంతో డ్రైవర్ తలకు,శరీర భాగాలకు భాలమైన రక్త గాయాలతో అక్కడికక్కడనే ఘటన స్థలంలోనే చనిపోయినాడని అని పిర్యాదుతో ఆదిభట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## త్వరలో ముఖ్యమంత్రి వస్తున్నారు..

### చెరువు అభివృద్ధిలో పురోగతి కనిపించాలి: హైడ్రా కమిషనర్

### వచ్చే బతుకమ్మ పండుగ నాటికి చెరువును సిద్ధం చేయాలని లక్ష్యం

### పనులకు ఆటంకాలు లేకుండా చూడాలని, స్థానికుల సహకారం తీసుకోవాలని అధికారులకు సూచన

హైదరాబాద్‌లోని బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంతాన్ని సందర్శించనున్నారని, ఆయన పర్యటన నాటికి చెరువు అభివృద్ధి పనుల్లో గణనీయమైన పురోగతి కనిపించాలని ఆయన స్పష్టం చేశారు. కమిషనర్ రంగనాథ్ బతుకమ్మ కుంటలో జరుగుతున్న అభివృద్ధి పనులను నేడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. న్యాయస్థానం నుంచి అనుమతులు రావడంతో బతుకమ్మ కుంట అభివృద్ధికి ఉన్న ఆటంకాలు తొలగిపోయాయని, దీంతో రాష్ట్ర ప్రభుత్వం రూ. 7 కోట్ల నిధులతో చెరువు పునరుద్ధరణ పనులను ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని కమిషనర్ తెలిపారు. మోకాలు లోతు మట్టి తీయగానే చెరువు ఆనవాళ్లు కనిపించాయని, ఈ కుంటను పూర్తిస్థాయి చెరువుగా మార్చడమే లక్ష్యమని అన్నారు. వచ్చే బతుకమ్మ పండుగ నాటికి చెరువును పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని, వేడుకలను ఇక్కడే ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు ఎలాంటి ఇబ్బందులు, అవాంతరాలు ఎదురవకుండా హైడ్రా అధికారులు పర్యవేక్షించాలని రంగనాథ్ ఆదేశించారు. చెరువు అభివృద్ధి పనులు ప్రారంభమైనప్పటి నుంచి స్థానిక ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని, వారి సహకారంతో పనులను మరింత వేగంగా పూర్తి చేయాలని కోరారు.

## క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుకు తొలి అడుగు

### చంద్రబాబుతో టెక్ దిగ్గజ సంస్థల భేటీ

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు తొలి అడుగు పడింది. శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో జరిగిన కార్యక్రమంలో టెక్ దిగ్గజాలు ఐబీఎమ్, టీసీఎస్, ఎల్ అండ్ టీలతో దేశంలోనే తొలి -టెక్‌పార్క్‌కు ఏపీ సర్కార్ ఎంవోయూ కుదుర్చుకుంది. 2026 జనవరి 1న తొలి క్వాంటం వ్యాలీ టెక్‌పార్క్ ప్రారంభంకానుంది. క్వాంటం కంప్యూటింగ్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఐబీఎమ్, టీసీఎస్, ఎల్ అండ్ టీలతో ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. క్వాంటం పరిశోధన, ఆవిష్కరణలతో పాటు- ఏపీని ప్రపంచ హబ్‌గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సర్కార్ ముందు సాగుతోంది. అమరావతిలో భారతదేశపు మొట్టమొదటి,




అత్యాధునిక క్వాంటం వ్యాలీ టెక్ పార్క్ నిర్మాణం కానుంది. దేశంలోనే తొలిసారి ఐబీఎం అతిపెద్ద క్వాంటమ్ కంప్యూటర్ 156 క్యూబిట్ హెరాన్ ప్రాసెసర్ కలిగిన 'క్వాంటం సిస్టం 2'ని అమరావతిలో నెలకొల్పనుంది.

## అమరావతికి వస్తున్న ప్రధానికి స్వాగతం

### ఎక్స్ వేదికగా పోస్ట్ చేసిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణ పనుల పున: ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ కి మన: పూర్వకంగా స్వాగతం పలుకుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. రాష్ట్ర ప్రజల కలల రాజధాని నిర్మాణాన్ని సాకారం చేయడానికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. ఎపిలో ప్రతి పౌరుడికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టించే ప్రజా రాజధానిగా అమరావతి ఆవిష్కృతం అవుతుందని, సంపద సృష్టితో రాష్ట్రానికి ఒక చోదక శక్తిగా నిలబడుతుందని పేర్కొన్నారు. ఇందుకు సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి రాష్ట్ర ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ పనులను పున: ప్రారంభించేందుకు రాష్ట్రానికి విచ్చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నట్లు- డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపంగా రూపుదిద్దుకుంటున్న ప్రజా రాజధాని పునర్నిర్మాణాన్ని ప్రారంభిస్తున్నందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## పాక్ గగనతలం మూసివేత

### ఎయిరిండియాకు భారీ నష్టాలు

పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత పాకిస్థాన్-భారత్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్న క్రమంలో పాక్ గగనతలం మూసివేతతో ఎయిరిండియాకు భారీగా నష్టాలు వస్తున్నాయి. పాకిస్థాన్‌పై భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంది. సింధు జలాలను నిలిపివేసింది. అనంతరం పాకిస్థాన్ వీసాలను రద్దు చేసింది. అంతేకాకుండా అటారీ సరిహద్దు మూసివేసింది. దీనికి బదులుగా పాకిస్థాన్ తన గగనతలాన్ని మూసివేసింది. తమ వైపు విమానాలు రాకుండా అడ్డుకుంది. అయితే దీని కారణంగా ఎయిరిండియా భారీ నష్టాలను ఎదుర్కొంది. పాక్ గగనతలం ఏడాది పాటు మూసివేతతో ఎయిరిండియా సంస్థకు రూ.5 వేల కోట్ల వరకు నష్టం వాటిల్లనుందని జాతీయవార్తా సంస్థ వెల్లడించింది. ఎయిరిండియా సహా ఇండిగో, స్పైస్‌జెట్ వంటి విమానయాన సంస్థలు తాజాగా సూచనలు, సలహాలను పౌర వైమానిక శాఖకు తెలియజేశాయి. ఈ నేపథ్యంలో వీటిని పరిశీలించి తగిన పరిష్కారం వెతికే పనిలో ఆ శాఖ నిమగ్నమైంది. ఏడాది పాటు పాక్ గగనతలం మూసివేస్తే సుమారు 600 మిలియన్ డాలర్లు అంటే రూ.5 వేల కోట్ల నష్టం వాటిల్లుతుందని ఎయిరిండియా పేర్కొంది. ఈ నేపథ్యంలో వైమానిక సంస్థ పలు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిపెట్టాయి. ప్రస్తుతం దేశంలో ఎయిరిండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఇండిగో, స్పైస్‌జెట్, ఆకాశా ఎయిర్ అంతర్జాతీయ సర్వీసులను నడుపుతున్నాయి. వైమానిక సంస్థలకు వారానికి రూ.77 కోట్ల అదనపు భారం పడొచ్చని అంచనా వేస్తున్నారు. ఇక భారత్ కూడా గత బుధవారం నుంచి పాకిస్థాన్ విమానాలకు మే 23వ తేదీ వరకు గగనతలం మూసివేసింది. ప్రస్తుతం రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి.

## రామానాయుడు స్టూడియోస్‌కు చుక్కెదురు

### ప్రభుత్వ నిర్ణయంపై జోక్యం చేసుకోలేమన్న ధర్మాసనం

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** సుప్రీం కోర్టులో సురేష్ ప్రొడక్షన్స్‌కి చుక్కెదురైంది. రామానాయుడు స్టూడియో భూముల వ్యవహారంలో సురేష్ ప్రొడక్షన్స్‌కు ఊరట దక్కలేదు. ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ విశాఖపట్నంలో రామానాయుడు స్టూడియోకు కేటాయించిన భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. విశాఖలో ఫిల్మ్ సిటీ కోసం కేటాయించిన భూములను ఇతర అవసరాలకు కూడా వాడుకోవచ్చని అప్పట్లో జగన్ ప్రభుత్వం సురేష్ ప్రొడక్షన్స్‌కు అనుమతి ఇచ్చింది. రామానాయుడు స్టూడియో కోసం కేటాయించిన భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం జరుగుతుందని, అందుకే సురేష్ ప్రొడక్షన్స్‌కు కేటాయించిన భూములను రద్దు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వ నిర్ణయాన్ని రద్దు చేస్తూ షోకాజ్ నోటీసు ఇచ్చింది. ప్రభుత్వ షోకాజ్ నోటీసును సుప్రీంకోర్టులో సురేష్ ప్రొడక్షన్స్ సవాల్ చేసింది. విచారణ జరిపిన జస్టిస్ అభయ్ శ్రీనివాస్ ఓకా ధర్మాసనం జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. మధ్యంతర ఉపశమనం అడుగుతున్నారని, అది కుదరదని సుప్రీం కోర్టు తేల్చి చెప్పింది. అవసరం అనుకుంటే.. ప్రభుత్వ షోకాజ్ నోటీసుపై సంబంధిత కోర్టును ఆశ్రయించాలని జస్టిస్ జస్టిస్ అభయ్ శ్రీనివాస్ ఓకా పిటిషనర్‌కు సూచించారు. పిటిషన్ ఉపసంహరించుకుంటామని సురేష్ ప్రొడక్షన్స్ కోరగా, ధర్మాసనం అనుమతించింది.

## వివాహేతర బంధంతో భర్త హత్య

### కేసును ఛేదించిన తెనాలి పోలీసులు

**గుంటూరు, (క్రైమ్ మిర్రర్):** వివాహేతర సంబంధాలు పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతున్నాయి.. పరాయి వ్యక్తి మోజులో పడి కట్టుకున్నవారిని సైతం కాటికి పంపిస్తున్నారు.. ఈ మధ్య కాలంలో ఇలాంటి కేసులు మరీ ఎక్కువగా వెలుగుచూస్తున్నాయి.. తాజాగా, గుంటూరు జిల్లాలోనూ వివాహేతర సంబంధం పెట్టుకున్న ఓ వివాహిత ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసింది .. అయితే, మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసుల విచారణలో సంచలన అంశాలు వెలుగు చూశాయి.. పోలీసులు వెల్లడించిన విషయాల్లోకి వెళ్తే.. గత నెల 26న తెనాలి రూరల్ మండలం మల్లెపాడులో పృథ్వీరాజ్ అనే వ్యక్తి దారుణంగా హత్య చేయబడ్డాడు.. అయితే, ఐదేళ్ల క్రితం వెంకటలక్ష్మితో పృథ్వీరాజ్ కు వివాహం జరిగింది.. వెంకటలక్ష్మికి మొదటి భర్త చనిపోవడంతో పృథ్వీరాజ్ తో రెండోపెళ్లి జరిపించారు. ఉపాధి కోసం బెంగుళూరు వెళ్లారు దంపతులు. అయితే, బెంగుళూరులో పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం వెల్లటూరుకు చెందిన కోటేశ్వరరావుతో వెంకటలక్ష్మికి పరిచయం ఏర్పడింది.. అది కాస్తా వివాహేతర సంబంధానికి దారి తీసింది.. కొన్నిరోజుల తరవాత బెంగుళూరులో ఉండలేక పృథ్వీరాజ్ తెనాలి వచ్చి ఆటోనడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు.. కొన్నాళ్లపాటు- బెంగుళూరులో కోటేశ్వరరావుతోనే ఉండిపోయింది వెంకటలక్ష్మి. మధ్యంతాగి కొడుతుండడంతో తిరిగి భర్త వద్దకు వచ్చింది.

# భూమిలిచ్చినరైతలు త్యాగాలు మరువలేనివి

### లాఠీదెబ్బలు..కేసులను ఎదుర్కొని నిలిచారు.. మీరిచ్చింది భూమి కాదు...రాష్ట్రానికి భవిష్యత్

### వారి కష్టనష్టాలను గుర్తు పెట్టుకుని అమరావతి నిర్మాణం.. గుండెల్లో బాధ పెట్టుకుని వచ్చిన ప్రధాని మోడీకి కృతజ్ఞతలు

### అమరావతి పునర్నిర్మాణ సభలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** రాజధాని నిర్మాణానికి 34000 ఎకరాలు ఇచ్చిన 29 వేల పైచిలుకు రైతులుకు డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ నమస్కారాలు తెలిపారు. అమరావతి రైతులు ఐదు సంవత్సరాలుగా నలిగిపోయారని.. రోడ్ల మీదకు వచ్చి, ముల్లకంచెలపై కూర్చొని, పోలీసులు లాఠీ దెబ్బలు తిని, కేసులు పెట్టించుకున్నారని గుర్తు చేశారు. 2000 రైతుల ప్రాణాలు కోల్పోయాయని చెప్పారు. రైతులు నలిగి బాధపడి, తమ కన్నీళ్లు తుడిచేవారు ఉన్నారా? అని చాలామంది మహిళలు రైతులు ఆ రోజుల్లో తను అడిగిన సన్నివేశాన్ని గుర్తు చేశారు. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి తెలుస్తుందా? అని రైతులు అడిగినట్లు తెలిపారు. మోడీకి ఏదీ ఉండదని.. అమరావతి శాశ్వత రాజధాని అని మోడీ నమ్మారని ఆరోజు చెప్పినట్లు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం మరోసారి మోడీ చేతుల మీదుగా రాజధాని నిర్మాణం పున ప్రారంభం జరుగుతుందన్నారు. 5 కోట్ల మంది ప్రజలకు సంబంధించి ఈ రాజధాని ఒక హబ్ లాంటిదని, ఓ ఇల్లు లాంటిదన్నారు. రైతులు పడ్డ బాధలను గుర్తు చేసిన డిప్యూటీ- సీఎం వపన్ కళ్యాణ్ నాటి రోజులను గుర్తు చేశారు. రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు నా శిరస్సు వంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నా. గత ఐదేళ్లలో మీరు పడ్డ బాధలు, మీరు తిన్న లాఠీ దెబ్బలు, మీరు అనుభవించిన అవస్థలు అన్ని మా మనసులో ఉన్నాయి. దివ్యాంగులను కూడా లాఠీతో కొట్టడం, నా గుండెల్లో ఇప్పటి వరకు ఇలాగే ఉంది. ఆ బాధను నేను మర్చిపోలేను. దీనికి సజీవ సాక్షి నేడు ఈ అమరావతి రాజధాని పునః




ప్రారంభం. ఆరోజు మహిళలు విద్యార్థులు చేసిన పోరాటాల త్యాగానికి జవాబుదారీ తరంగా ఉంటాం. అమరావతి మహిళా రైతుల పాత్ర ప్రత్యేకమైనద డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. అమరావతి రైతులు గత ఐదేళ్లు పోరాడారని.. అమరావతి శాశ్వత రాజధానిగా ఉంటుందని మాటిచ్చాం.. గత ప్రభుత్వం అమరావతి భవిష్యత్‌ను తుడిచి పెట్టేసింది.. అమరావతి రైతులు ధర్మ యుద్ధంలో గెలిచారు.. అమరావతి ప్రపంచస్థాయి రాజధానికి మారుతుంది.. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రధాని మోడీ అమరావతి పునఃనిర్మాణ సభకు వచ్చారు.. కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే అధికారంలో ఉండటంతో వేగంగా అభివృద్ధి జరుగుతుంది.. మ్యాచింగ్ గ్రాంట్లు- కూడా ఇవ్వని కారణంగా గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కుంటుపడింది.. 20 ఏళ్ల ముందే భవిష్యత్‌ను ఊహించి ప్రణాళికతో ముందుకు వెళ్ల గల నేత చంద్రబాబు. అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ దేశమే తన కుటుంబంగా చేసుకుంటూ దేశాన్ని పాలిస్తున్న నరేంద్రమోడీకి రాష్ట్ర ప్రజల తరఫున నమస్కారాలు తెలియచేశారు. ప్రస్తుతం దేశంలో కీలక పరిస్థితులు నెలకొన్న తరుణంలో ఎంతో బిజీ షెడ్యూల్ మధ్య కూడా ప్రధాని అమరావతికి రావడం చాలా సంతోషకరమని పవన్ అన్నారు. కాశ్మీర్ ఉగ్రవాదుల దాడితో నిబ్బరంగా ఉన్న ప్రధాని మోదీకి ఆ కనకదుర్గమ్మ బలాన్ని ప్రసాదించాలని పవన్ కళ్యాణ్ ప్రార్థించారు.

## కేరళలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

### డీప్ వాటర్ సీపోర్టురు ప్రారంభించిన ప్రధాని

### మోడీకి స్వాగతం పలికిన కాంగ్రెస్ నేత శశిథరూర్

### థరూర్‌ను చూసి కొందరికి నిద్ర పట్టదంటూ మోడీ చురకలు




**తిరువనంతపురం, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ నేత శశిథరూర్ కేరళలో ప్రధాని మోడీ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనిపై మోడీ సెటైర్లు వేసారు. ఇది చూసి కొందరికి నిద్రపట్టదని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం కేరళలో పర్యటించారు. తిరువనంతపురం సమీపంలో రూ.8,900 కోట్ల వ్యయంతో ఏర్పాటుచేసిన విఝింజమ్ ఇంటర్నేషనల్ డీప్‌వాటర్ మల్టీపర్పస్ సీపోర్టును ప్రధాని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తిరువనంతపురం ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ హాజరయ్యారు. దీనిపై ప్రధాని మోదీ స్పందిస్తూ.. ప్రతిపక్ష పార్టీపై వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఈ ఫొటో చూసి కొందరికి నిద్ర పట్టదని ఎద్దేవా చేశారు. ఈ రోజు శశిథరూర్ ఇక్కడ ఉన్నారు. ఈ ప్రోగ్రామ్ కొందమందికి నిద్ర లేని రాత్రిని మిగులుస్తుంది. ఈ సందేశం ఎక్కడికి వెళ్లాలో అక్కడికి వెళ్లిపోయిందని మోదీ చమత్కరించారు. కాగా.. గురువారం రాత్రి కేరళ చేరుకున్న ప్రధానిని థరూర్ వ్యక్తిగతంగా వెళ్లి స్వాగతించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. దిల్లీ ఎయిర్‌పోర్టులో విమానాల ఆలస్యం ఉన్నప్పటికీ.. సమయానికి తిరువనంతపురం చేరుకోగలిగా. నా నియోజకవర్గానికి వచ్చిన మోదీని సాదరంగా స్వాగతించానని థరూర్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కాంగ్రెస్ అధినాయత్వంతో శశిథరూర్ బంధం బీటలు వారుతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. గత కొన్ని నెలలుగా థరూర్ తన

సొంత పార్టీపై బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆ మధ్య ఓ కేంద్ర మంత్రితో ఆయన సెల్ఫీ దిగడంతో థరూర్ పార్టీ మారనున్నట్లు ప్రచారం మొదలైంది. ఇక, భారత విదేశాంగ విధానాన్ని ప్రశంసిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు కూడా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ పరిణామాల వేళ ఆయన మోదీతో వేదిక పంచుకోవడం చర్చనీయాంశమైంది. తిరువనంతపురం నుంచి నాలుగు సార్లు ఎంపీగా గెలిచిన శశి థరూర్ గురించి ప్రధాని నేరుగా ప్రస్తావించడం అరుదైన విషయమని చెప్పవచ్చు. అంతేకాదు ఇప్పుడు శశి థరూర్ బీజేపీలో చేరారా అనే గుసగుసలు కూడా వినిపిస్తున్నాయి. ఈ వ్యాఖ్యలు కేరళలోని కాంగ్రెస్ పార్టీలో థరూర్ స్థానం గురించి జరుగుతున్న చర్చల నేపథ్యంలో వచ్చాయి. ఇదే సమయంలో థరూర్ తన వ్యక్తిగత ఇమేజ్‌ను పార్టీ రాష్ట్ర నాయకత్వం నుంచి వేరుగా ప్రొజెక్ట్ చేస్తున్నారనే అభిప్రాయం బలంగా వినపడుతోంది.




## మన నమో మిస్సైల్‌తో పాక్ మటాష్

### వంద పాకిస్థాన్‌లు వచ్చినా ఏమీ చేయలేవు

### అమరావతి సభలో లోకేశ్ ఉద్వేగపూరిత ప్రసంగం

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఏపీ రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. పదేళ్ల క్రితం 2015 అక్టోబరు 22న అమరావతి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగానే అమరావతి పునర్నిర్మాణం మొదలైంది. ఈ కార్యక్రమంలో మంత్రి నారాలోకేష్ మాట్లాడుతూ... పహల్గాం దాడిలో అమరులైన టూరిస్టుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వేదిక మీద నుంచి పాకిస్థానీయులను గట్టిగా హెచ్చరించారు. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన కుటుంబాలకి దేశం మొత్తం అండగా నిలుస్తుంది. పాకిస్థాన్ గీత దాటింది. అమాయకులను చంపింది. చాలా పెద్ద తప్పు చేసింది. ఒక్క పాకిస్థాన్ కాదు.. 100 పాకిస్తాన్ లో వచ్చినా.. భారతదేశ నేలపై మొలిచిన గడ్డి కూడా పీకలేదు. 100 పాకిస్థాన్ లకు సమాధానం చెప్పే.. ఒక్క మిస్సైల్ మన దగ్గర ఉంది. ఆ మిస్సైలే నమో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని అన్నారు. సింహం ముందు ఆటలాడకూడదు. ఆడితే ఏమవుతుందో అందరికీ తెలుసు. మన ప్రధాని మోడీ కొట్టే దెబ్బకి ప్రపంచ మ్యాప్ లోనే పాకిస్థాన్ కనుమరుగైపోతుంది. ఈరోజు పాకిస్థాన్ ఆర్మీలో పని చేసే వాళ్ళు కొంత మంది రాజీనామా చేశారు. కొంతమంది సెలవు పెట్టి పోయారు. అది మన మోడీ పవర్ అంటే.. మన ప్రధాని దెబ్బకు పాకిస్థాన్ దిమ్మ తిరగడం ఖాయమని మంత్రి నారాలోకేష్ వ్యాఖ్యానించారు. భారత్ వద్ద మోదీ అనే మిసైల్ ఉందన్నారు. అమరావతి పునఃనిర్మాణ సభలో అమరావతి నమో నమః అని రెండు సార్లు అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. నమో కొట్టే దెబ్బకు పాకిస్థాన్ దిమ్మ తిరగడం ఖాయం.


# అందంతో మత్తెక్కిస్తున్న తమన్నా



# పాపం.. నాని కష్టం మాములుగా లేదు.. మధ్యాహ్నం సమయంలో వర్కవుట్స్

నేచురల్ స్టార్ నాని ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి వచ్చాడు. తన టాలెంట్‌తోనే స్టార్ హీరోగా ఎదిగాడు. ఇప్పుడు నిర్మాతగాను సత్తా చాటుతున్నాడు. అయితే నానికి సంబంధించిన ఓ ఆసక్తికర విషయం ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. తన ఫిజిక్‌ని కాపాడుకునేందుకు నాని ఎంత కష్టపడతాడు అనే విషయం ఇప్పుడు నెట్టింట తెగ హల్చల్ చేస్తుంది. తాజాగా హీరో నాని డైట్ గురించి ఫిట్‌నెస్ క్రియేటర్ అండ్ కోచ్ అయిన విశ్వ భరత్ కొన్ని ఆసక్తికర విషయాలు తెలియజేశారు. ఓ పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ నాని ప్రతి రోజు కూడా 12.30 గంటలకి నిద్రలేచి ఒంటి గంటకి వర్కౌట్లు మొదలుపెడతారు. అనంతరం 300-400 ఫ్రూట్ జ్యూస్ తీసుకుంటారు. ఆ జ్యూస్‌లో కొద్దిగా ఉప్పు కలుపుకుంటారు. ఆ తర్వాత పలు సప్లిమెంటరీలు తీసుకుంటారు. నాలుగు గంటల సమయంలో సాధారణ తెలుగు భోజనం చేస్తారు. ఇందులో 60 గ్రాముల రా రైస్, టమాటా లేదా తోటకూరతో కలిపి వండిన 50 గ్రాముల పప్పు, చిక్కుడుకాయ, బీరకాయ, బెండకాయ ఇలా కూరగాయలతో వండిన ఓ కూర, 150 గ్రాముల చికెన్, ఇంకా ఎగ్స్ వంటివి ఉంటాయని తెలిపారు. ఇలా భోజనం తీసుకోవడం వలన 800-900 గ్రాముల క్యాలరీస్, 60-70 గ్రాముల ప్రొటీన్ వస్తుంది. ఇక రాత్రి 9 గంటల సమయంలో ఓ ఫ్రూట్ బౌల్ లేదా 200 గ్రాముల చికెన్, ఫిష్ తీసుకుంటారు. రోజంతా హైడ్రేట్‌గా ఉండేందుకు సుమారు 4లీటర్ల నీళ్లు తాగుతారు అని చెప్పుకొచ్చారు విశ్వ భరత్.





## ఎన్టీఆర్, రామ్ చరణ్ కాంబినేషన్‌లో మరో మల్టీ స్టారర్ మూవీనా.. ముహూర్తం కూడా ఫిక్స్ !

జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ లాంటి ఇద్దరు స్టార్ హీరోలు కలిసి ఒక సినిమా చేస్తారని ఎవరు ఊహించి ఉండరు. కాని దానిని సుసాధ్యం చేశాడు రాజమౌళి. ఆర్ఆర్ఆర్ పేరుతో ఓ అద్భుతాన్ని తెరకెక్కించి ఆ మూవీతో ఆస్కార్ కూడా దక్కేలా చేశాడు.ఈ సినిమా తెలుగు సినిమా ఖ్యాతిని హాలీవుడ్ వరకు తీసుకెళ్లింది. ఇందులో రామ్ చరణ్, ఎన్టీఆర్‌లు పోటా పోటీగా నటించారు. రామ్ పాత్రలో రామ్ చరణ్, భీమ్ పాత్రలో ఎన్టీఆర్ అదరగొట్టేశారు. ఇక ఈ సినిమా హాలీవుడ్ రేంజ్ లో గ్రామీ అవార్డ్ తో పాటు పలు అవార్డ్‌లు సాధించింది. కలెక్షన్స్ విషయానికి వస్తే ఏకంగా రూ.1200 కోట్లు రాబట్టింది. అయితే ఇప్పుడు ఈ ఇద్దరి కాంబినేషన్‌లో మరో మల్టీస్టారర్ రాబోతుందనే చర్చ జోరుగా నడుస్తుంది.రామ్ చరణ్, ఎన్టీఆర్ కాంబోలో సినిమా అంటే అది ఆర్ఆర్ఆర్ సినిమాకి సీక్వెలా? లేకుంటే వేరే దర్శకుడు వీరిద్దరితో కలిసి పని చేయబోతున్నాడా? ఎప్పుడు సినిమా స్టార్ట్ అవుతుంది వంటి ఆలోచనలు ఎన్నో ఉన్నాయి. అయితే ఇక్కడ విషయం ఏంటంటే వీరిద్దరు కలిసి మరోసారి త్రిపుల్ ఆర్ సినిమానే చేయబోతున్నారట. గతంలో ఆర్ఆర్ఆర్ సినిమా ఇంకా అయిపోలేదని, మూవీకి సీక్వెల్ ఉందని సినిమా రచయిత, రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్ గతంలోనే ఓ సందర్భంలో చెప్పారు.

# 'నో' చెబితే టచ్ చేసే సాహసం చేయరు





హీరోయిన్లకు ఎక్స్‌పోజింగ్ అవసరమా? అంటే, అవసరమే అంటోంది చాందిని తమిళరసన్. జెనీలియా పోలికలతో ఉన్న ఈ బ్యూటీ ప్రస్తుతం కోలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లోనూ అవకాశాలను అందిపుచ్చుకుంటోంది. చెన్నైలో పుట్టి పెరిగిన ఈ యువ నటి.. ప్రస్తుతం సినిమా ఇండస్ట్రీలో ఉన్న పరిస్థితులపై సూటిగా చెప్పుకొచ్చింది. ఆమె ఏమందంటే..

"సినిమా పరిశ్రమ సురక్షితమైంది. ఇక్కడ మనల్నికాదని ఏదీ జరగదు. 'నో' చెబితే ఎవరూ టచ్ చేసేందుకు సాహసించరు. నో మీన్స్ నో.. వద్దు అంటే ఇక్కడ వద్దనే" అని చిత్ర పరిశ్రమలోని క్యాస్టింగ్ కౌచ్‌పై యువ హీరోయిన్ చాందిని తమిళరసన్ కుండబద్ధలు కొట్టారు. 'సిద్ధు ప్లస్-2'తో కోలీవుడ్‌లోకి అడుగుపెట్టిన ఈ భామ.. 'నాన్ రాజావాగ పోగిరేన్', 'విల్ అంబు', 'కట్టాప్పావై కాణోమ్', 'మన్నర్ వాగైయ్యా', 'కసడ తపర' వంటి అనేక చిత్రాల్లో నటించారు. తెలుగులో 'బుజ్జి ఇలా రా', 'రామ్ అసుర్' వంటి చిత్రాలలో నటించి.. తెలుగు ప్రేక్షకులకూ ఈ భామ పరిచయమైంది.

# సైలెంట్‌గా ఉన్నట్లు కనిపించినా.. ఇప్పుడు మాత్రం



అదృష్టం తలుపుతట్టడం ఆలస్యమైతే అయిందిగానీ... ఆ అమ్మడి స్పీడ్ ఇప్పుడు మాములుగా లేదు. చేసింది తక్కువ సినిమాలే అయినా చూస్తుండగానే స్టార్ బ్యూటీలను వెనక్కి నెట్టేస్తోంది. ఆ స్పీడ్ చూస్తోంటే... త్వరలోనే టాప్ చైర్ ఎక్కేలా కనిపిస్తోంది. ఆ బ్యూటీ ఎవరో భాగ్యశ్రీ బోర్సే. కొన్నాళ్లుగా ఇండస్ట్రీలో టాక్ ఆఫ్ ది టాలీవుడ్ అవుతోంది భాగ్యశ్రీ బోర్సే. నిన్న మొన్నటి వరకు కాస్త సైలెంట్‌గా ఉన్నట్లు కనిపించినా..ఇప్పుడు మాత్రం ఇండస్ట్రీ అంతా తనదే అనేస్తోంది.'మిస్టర్ బచ్చన్')తో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిందీ బ్యూటీ. ఫస్ట్ సినిమాతోనే నటన పరంగా, గ్లామర్ పరంగా మంచి మార్కులే కొట్టేసింది. సినిమా ఫ్లాప్ గా నిలిచినప్పటికి ఈ భామ క్రేజ్ మాత్రం తగ్గేలేదు. ఓ సినిమా అలా సెట్స్ పైకి వెళ్లగానే.. మరో క్రేజీ ప్రాజెక్ట్కు సైన్ చేస్తోంది. ఇంకా చెప్పాలంటే రాబోయే సినిమాలన్నీ ఈ భామవే. అంతే కాదు స్టార్ హీరోలకు సైతం ఫేవరేట్ అయిపోతుంది. ప్రజెంట్ దుల్కర్ సల్మాన్ తో 'కాంత' మూవీ చేస్తోంది. విజయ్ దేవరకొండతో 'కింగ్ డమ్'చేస్తోంది. దీనితో పాటు రామ్ పొతినేనితో రొమాన్స్ చేయనుంది. అయితే ఈ మూడు సినిమాలు ఈ ఏడాదిలోనే రిలీజ్ కానున్నట్లు తెలుస్తోంది. 'కింగ్ డమ్' మేలో రిలీజ్ అవుతోంది.

# వెంటాడే సొంతూరి జ్ఞాపకాలు

ఇంటి చుట్టూ అల్లుకున్న జ్ఞాపకాలు.. బంధాల నేపథ్యంలో రూపొందిన వెబ్ సిరీస్ 'హెూంటౌన్'. రాజీవ్ కనకాల, ఝాన్సీ, ప్రజ్వల్ యాద్మ, సాయిరామ్, అనీ, అనిరుధ్, జ్యోతి ప్రధాన పాత్రధారులు. శ్రీకాంత్‌రెడ్డి పల్లే దర్శకుడు. నవీన్ మేడారం, శేఖర్ మేడారం నిర్మాతలు. ఏప్రిల్ 4న ఓటీటీ ప్లాట్‌ఫాం ఆహాలో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఈ సిరీస్ ట్రైలర్‌ని అగ్రహీరోగా విజయ్ దేవరకొండ మంగళవారం విడుదల చేసి, చిత్ర యూనిట్‌కి శుభాకాంక్షలు అందించారు. 'బ్రతుకుతెరువు కోసం సొంతూర్లను విడిచిపెట్టినా.. ఊరి జ్ఞాపకాలు మాత్రం మనల్ని విడిపెట్టవ్. ఆ జ్ఞాపకాలను గుర్తు చేసేలా ఈ సిరీస్ ఉంటుంది' అని మేకర్స్ చెబుతున్నారు. కుటుంబ సంఘర్షణల నేపథ్యంలో ఆద్యంతం ఆసక్తికరంగా ఈ ట్రైలర్ సాగింది. రాజీవ్‌కనకాల, ఝాన్సీ, అనీ.. తదితరులు ట్రైలర్‌లో ఆకట్టుకున్నారు. ఈ చిత్రానికి కెమెరా: దేవ్‌దీప్ గాంధీ కుందు, సంగీతం: సురేష్ బొబ్బిలి.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.